Visit us @ www.sooryasena.com
RNI. No.: TELTEL/2023/85598

2nd YEARS ANNIVERSARY CELEBRATION


# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం
తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

ఆదివారం SUNDAY || 06.07.2025 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 2 సంచిక (Issue) : 312 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah




# బాధితులకు భరోసా నిందితులపై నిర్దయ

హైదరాబాద్, జూలై, 5 (సూర్యసేన ప్రతినిధి): చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడిన నిందితుల పట్ల తమ ప్ర భుత్వం ఎ లాంటి దయాదాక్షిణ్యాలు చూపబోదని అలాంటి వారిని క ఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చే శారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. న్యాయమంటే కేవలం శిక్ష లు వి ధించడం వరకే కాదని, బాధితుల జీవితానికి భ రో సా కల్పించాలని, వారికి అవసరమైన రక్షణ, స మాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీ సుకొని వారి బాల్యా న్ని తిరిగి పొందేలా ఈ చర్య లు ఉండాలని సిఎం అభిప్రాయపడ్డారు. శనివా రం నుంచి రెండు రోజుల పాటు హైదరాబాద్ లో ని డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృ ద్ధి కేంద్రంలో 'లైంగిక దాడులు బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అనే అంశంపై తెలంగాణ భరోసా ఆధ్వర్యంలో ప్రారంభమైన సదస్సుకు సిఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు జడ్జిలు,రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. లైంగిక హింస నుంచి చిన్నారులు, మహిళలను రక్షించేందుకు ఎంత దూరమైనా వెళతామన్నారు.

2వ పేజీ లో...



### వ్యాపారం చేసుకునే...

# మహిళలను ప్రోత్సహిస్తున్నాం



హైదరాబాద్, జూలై, 5 (సూర్యసేన ప్రతినిధి): మహిళా సాధికారతలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్‌గా నిలవాలని, దేశం అంతా తెలంగాణ రాష్ట్రానికి వచ్చి చూసేలా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళా సంఘాలు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళా సంఘాలకు ఆర్టీసీ నుంచి రావాల్సిన అద్దె చెక్కులను అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళలను మహారాణులుగా గౌరవించుకోవాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ కేబినెట్ మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ.. ముందుకు పోతుందన్నారు. మహిళా సంఘాలు లాభాలు ఆర్జించి వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని బాగా ఎదగాలన్న ఆలోచనతో ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందని వివరించారు.

2వ పేజీ లో...

# 100 సీట్లు పక్కా



హైదరాబాద్, జూలై, 5 (సూర్యసేన ప్రతినిధి): 'రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వంద సీట్లను కై వసంచేసుకుని అధికారంలోకి పక్కాగా వ స్తాం..'అని బిజెపి రాష్ట్ర నూతన రథసారధి రాంచందర్ రావు ధీమాగా అన్నారు. అదేవిధంగా పదిహేను లోక్‌సభ స్థానాలనూ సునాయసంగా కైవసం చేసుకుంటామని ఆయన తె లిపారు. ఇటీవల బిజెపి అధ్యక్షునిగా నియమితులైన రాంచందర్ రావు శనివారం పదవీ బా ధ్యతలు స్వీకరించారు. అనంతరం రాంచందర్‌రావు విలేఖరుల సమావేశంలో మాట్లాడు తూ కాంగ్రెస్, బిజెపిలపై ధర్మయుద్ధం ఆరంభమైందన్నారు.

2వ పేజీ లో...

# థాక్రే సోదరుల ఐక్య గర్జన

ముంబై, జూలై, 5 (సూర్యసేన ప్రతినిధి): విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే లు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికను పంచుకున్నారు. మ హారాష్ట్రలో త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉ త్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో ఇది ప్రతిపక్షాల విజయంగా పేర్కొంటూ శనివారం ముంబై వేదికగా 'వాయిస్ ఆఫ్ మరాఠీ ' కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. ఇందులో శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన నేత రాజ్ థాక్రేలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఛత్రపతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

2వ పేజీ లో...



# స్టాంప్ డ్యూటీ తగ్గింపు!



హైదరాబాద్, జూలై, 5 (సూర్యసేన ప్రతినిధి): సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని భారతీయ స్టాంపు చట్టం1899ను అనుసరించి తెలంగాణ సవరణ బిల్లు- 2025ను తీసుకురావాలని ని ర్ణయించినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వ చ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని ఆయన వెల్లడించారు.

2వ పేజీ లో...


### ఇంద్రావతి నేషనల్ పార్క్‌లో ఎదురుకాల్పులు

# మావోయిస్టు మృతి

రాయ్‌పూర్ జూలై, 5 (సూర్యసేన ప్రతినిధి): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన కాల్పుల్లో ఒక మావో మృతి చెందాడు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారని సమాచారం రావడంతో డిఆర్‌జి, ఎస్‌టిఎఫ్ బలగాలు సంయుక్తంగా మావోల కోసం ఆపరేషన్ చేపట్టాయి.

భద్రతా బలగాల అలజడితో మావోలు కాల్పులు జరిపారు. భద్రతా ఎదురుకాల్పులు జరపడంతో ఒక మావోయిస్టు మృతి చెందాడు. ఘటనా స్థలం నుంచి భారీగా మందుగుండు సామాగ్రి, ఎకె 47 రైఫిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.





# బాబు పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం : పేర్నినాని



**అమరావతి జూలై, 5 (సూర్యసేన ప్రతినిధి):** టిడిపి నేతలు ప్రతి రోజూ వైఎస్ఆర్ సిపి నేతలపై హత్యలు, హత్యాయత్నాలు చేస్తున్నారని ఎపి మాజీ మంత్రి పేర్నినాని తెలిపారు. ప్రతిరోజూ ఆడపిల్లలు బలి అవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎపిలో నరకాసుర పాలన జరుగుతోందని, మనుషుల రూపంలో ఉన్న సైకోల పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు. రాజకీయ ముసుగులో హత్యలు చేస్తున్నారని విమర్శించారు. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజల్లో ఏహ్యాభావం ఏర్పడిందని చెప్పారు. వైయస్ఆర్ సిపి వాళ్లకు పనులు చేయొద్దని చెబుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని విమర్శించారు. పోలీస్ వ్యవస్థ ఎక్కడుంది అని ప్రశ్నించారు. చంద్రబాబుతో సహా టిడిపి నేతలు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని దాడులు చేయమని, భయపెట్టమని, ఊళ్లోంచి తరిమేయమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి మాజీ సర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబానికి మంచి పేరుందని, నాగమల్లేశ్వరరావు కుటుంబానికి నాలుగు దశాబ్దాల రాజకీయ చరిత్ర ఉందని తెలియజేశారు. టిడిపి నేతల దోపిడిని అడ్డుకోవడమే నాగమల్లేశ్వరరావు చేసిన నేరమా? అని వైసిపి మాజీ ఎమ్మెల్యే బాబురావు మీద దాడి చేసి కొడుతుంటే అడ్డుపడింది నాగమల్లేశ్వరరావు కాదా? అని పేర్ని నాని.

# బాధితులకు భరోసా నిందితులపై నిర్దయ

**1వ పేజీ తరువాయి**

సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియా అబ్యూజ్ ను కంట్రోల్ చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

**హైదరాబాద్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు**

'వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్' అనే థీమ్‌తో తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరమని సిఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎంతో కీలక మైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణతో పాటు లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 29 భరోసా సెంటర్లు ఉన్నాయని, ఈ సెంటర్ల ద్వారా ఫ్రెండ్లీ వాతావరణంలో బాధితులకు పోలీస్, న్యాయ, వైద్య, కౌన్సిలింగ్ సహాయం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సిఎం తెలిపారు. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

**చట్టాలు బాధితులకు హాని కలిగించకుండా ఉండాలి**

ఫోక్సో చట్టం, జ్యువనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయని సిఎం రేవంత్ తెలిపారు. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని, ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్‌కు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలని సిఎం రేవంత్ సూచించారు. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలన్నారు. పోలీస్‌స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయంలో న్యాయమూర్తులు, పోలీసు అధికారులు, బాలల సంక్షేమ కమిటీలు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరూ తమవంతు సాయం అందించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

**అవగాహన కల్పించడం భేష్ : సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్**

అంతకు ముందు సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్ తన కీలకోపన్యాసంలో చిన్నారులపై లైంగిక వేధింపులపై తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం, ఉమెన్ సెఫ్టీ విభాగం, రాష్ట్ర పోలీసు యంత్రాంగం, రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ సదస్సును అభినందించారు.

**ఆందోళన కరంగా కేసులు : హైకోర్టు సిజె సుజయ్‌పాల్**

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ మాట్లాడుతూ పోక్స్ చట్టం కింద నమోదైన కేసులు గతకొన్ని సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆందోళన కరంగా పెరిగిపోతున్నయన్నారు. ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న వారు 98 శాతం కుటుంబసభ్యులు, పొరుగువారు, సమీప బంధువులేనని ఆయన పేర్కొన్నారు. ఇది ఎంతో ఆందోళన కలిగించే అంశం అన్నారు. ఈ కేసులను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సిందిగా సంబంధిత వర్గాలకు ఆయన సూచించారు.

# వ్యాపారం చేసుకునే మహిళలను ప్రోత్సహిస్తున్నాం

**1వ పేజీ తరువాయి**

రాష్ట్ర విభజన అనంతరం 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ నేతలు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలను గాలికి వదిలేసారని ఉప ముఖ్యమంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి వడ్డీ లేని రుణాలను ప్రారంభించి మహిళా సంఘాలను ప్రోత్సహించి వారితో ప్రత్యేకంగా వ్యాపారాలు చేయిస్తుందని తెలిపారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున లక్షలాదిమందితో సభ నిర్వహించి ఇప్పటికే రెండుసార్లు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశామని గుర్తు చేశారు. మరోసారి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఉత్సవంలా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.

వడ్డీ లేని రుణాల ద్వారా లభించిన పెట్టుబడులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ఏయే వ్యాపారాలు చేయాలనే అంశంపై ఈనెల ఏడు నుంచి తొమ్మిదో తేదీ వరకు జిల్లా, మండల, గ్రామ శాఖ స్థాయిలో మహిళా సంఘాలు సమావేశమై చర్చించుకోవాలని.. వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తున్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి మహిళా సంఘాలకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇప్పించాం, మొదటి దశలో కోటి రూపాయల అద్దెను ఈరోజు మహిళా సంఘాలకు ఆర్టీసీ ద్వారా అందజేయడం ఒక గొప్ప శుభ పరిణామమని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ నుంచి పెద్ద ఎత్తున రాబడులు మహిళా సంఘాలకు అందుతాయని, త్వరలోనే వాటిని ప్రకటిస్తామని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో విద్యుత్ శాఖ మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని డిప్యూటీ సీఎం వివరించారు. మహిళా సంఘాల ద్వారా 1,000 మెగావాట్లకు తగ్గకుండా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. రాష్ట్రంలో అవకాశం ఉన్న ప్రతి దగ్గర క్యాంటీన్లు, పాఠశాలల మరమ్మత్తులు, విద్యార్థుల స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళా సంఘాలు తీసుకున్న వడ్డీ లేని రుణాలు ఎక్కడ పెట్టుబడి పెట్టాలి, ఎలాంటి వ్యాపారాలు చేయించాలి, మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువులను తిరిగి ప్రభుత్వమే కొనుగోలు చేసే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం, ప్రతి ఏటా 20వేల కోట్లకు తగ్గకుండా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈనెల 10 నుంచి 16వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో ప్రజలందరి సమక్షంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. కేవలం వడ్డీ లేని రుణాలే కాదు బ్యాంకు లింకేజ్, లోన్ బీమా, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మనందరిదీ సమాజంలో కుటుంబ వ్యవస్థ ప్రధానమైనది ఆ వ్యవస్థను నడిపేది మహిళ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రం, ప్రజలు తలెత్తుకుని జీవించే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడుతుందని తెలిపారు.

# 100 సీట్లు పక్కా....

**1వ పేజీ తరువాయి**

వచ్చే ఎన్నికల్లో వంద సీట్లతో ప క్కాగా అధికారంలోకి రాబోతున్నామని ఆయ న ధీమాగా చెప్పారు. అయితే కాంగ్రెస్ వంద సీట్లు గెలవబోతున్నదని ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చెప్పడాన్ని ఆయన ప్రస్తావిస్తూ బిజెపి వంద సీట్లతో అధికారంలోకి రా బోతున్నదని ఖర్గే చెప్పబోయి పొరపాటును నో రు జారి కాంగ్రెస్ అని అన్నారని రాంచందర్ రావు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీపై వి మర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్‌ను పారదోలేందుకే 'కాంగ్రెస్ ముక్త్ భారత్' అని లోగడ బిజెపి జాతీయ నాయకత్వం పిలుపుఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ఇక్కడ కూడా కాంగ్రెస్, బిఆర్ఎస్ ముక్త్ తెలంగాణ అని పిలుపు ఇస్తున్నానని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ను రాష్ట్రం నుంచి సాగనంపేందుకు ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. ఏఐసిసి అంటే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కాదని, ఆల్ ఇండియా ఛీటింగ్ కాంగ్రెస్ పార్టీ అని ఆయన దుయ్యబట్టారు.

**స్థానిక పోరులో చుక్కలు చూపిస్తాం..**

తొలుత తమ లక్షం స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం అని ఆయన తెలిపారు. స్థానిక పోరులో కాంగ్రెస్–, బిఆర్ఎస్‌లకు చుక్కలు చూపిస్తామని ఆయన ధీమాగా చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ ఏమైందని ఆయన కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. ప్రతి ఏడాది రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రైతులను మోసగించినందున వారి ఉసురు సర్కారుకు తగులుతుందన్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని, సర్కారు బికారీ అయ్యిందని అధికారంలో ఉన్న వారు మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సంపన్న తెలంగాణను పేద తెలంగాణగా మార్చారని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని ఆయన తెలిపారు.

**యూరియా మింగారా?**

కేంద్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్నా, కేంద్రంలో ఇద్దరు మంత్రులు ఉన్నా రాష్ట్రానికి అన్యాయమే జరుగుతున్నదని, అదనంగా నిధులేమి తేవడం లేదని కాంగ్రెస్ విమర్శించడాన్ని రామచందర్ రావు ప్రస్తావిస్తూ, పన్నెండు లక్షల కోట్ల రూపాయల నిధులు తెలంగాణకు తెచ్చినట్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పదేపదే చెబుతున్నారని అన్నారు. రైతుల కోసం కేంద్రం రెండు లక్షల టన్నుల యూరియా ఇస్తే ఏమి చేశారు?, మింగారా, తిన్నారా? అంటూ ఆయన కోపంగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరూ సంతోషంగా ఉంటే ఇటీవల రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించారని, కాంగ్రెస్ ఘోరంగా ఎందుకు ఓడిపోయిందని ఆయన ప్రశ్నించారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో రెండు స్థానాల్లోనే కాంగ్రెస్ గెలుపొందిందని అన్నారు.



**కవిత చెప్పాల్సిన అవసరం లేదు**

బిసి రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం వద్దకు తీసుకెళ్ళడమే బిజెపి నూతన రథసారధి బాధ్యతగా తీసుకోవాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చెప్పడాన్ని ఓ విలేఖరి ప్రశ్నించగా, ఏయే బాధ్యతలో చేపట్టాలో కవిత తనకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిసి రిజర్వేషన్లు ఎందుకు గుర్తు రాలేదని ఆయన ప్రశ్నించారు.

**మతపరమైన రిజర్వేషన్లు వద్దు..**

మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని రామచందర్ రావు మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు. ముస్లింలు, క్రిస్టియన్లు ఇతర ఓబిసిల కోసమే ఓబిసి రిజర్వేషన్లు కల్పించడం జరిగింది కదా అని ఆయన వివరించారు.

**బాధ్యతల స్వీకరణ..**

ఇదిలాఉండగా రామచందర్ రావు శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. రెండు రోజుల క్రితం వరకూ బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి రామచందర్ రావుకు బాధ్యతలు అప్పగించారు. అంతకు ముందు ఆయన చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద అమర వీరులకు నివాళి అర్పించారు. రామచందర్ రావు పదవీ బాధ్యతల స్వీకరణ సందర్భంగా పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చారు.

**పోస్టర్లు అంటించా.. సైకిల్‌పై తిరిగాను**

ఇదిలాఉండగా రామచందర్ రావు తన గతాన్ని గుర్తు చేసుకుంటూ తాను బిజెపిలో సామాన్య కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్ష పీఠాన్ని అధిష్టించడం సంతోషంగా ఉందన్నారు. లోగడ తనను ఎమ్మెల్సీగా ఎన్నికయ్యానని ఆయన తెలిపారు. సామాన్య కార్యకర్తగా ఉన్న రోజుల్లో సైకిల్‌పై తిరిగే వాళ్ళమని, పార్టీ పోస్టర్లు గోడలకు అంటించేవాడినని ఆయన గుర్తు చేసుకున్నారు. పోలింగ్ కేంద్రం స్థాయి కార్యకర్త నుంచి అంచెలంచెలుగా ఎదిగిన తనకు పార్టీ జాతీయ నాయకత్వం అధ్యక్షునిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు.

# స్టాంప్ డ్యూటీ తగ్గింపు!

**1వ పేజీ తరువాయి**

ఈ సవరణ బిల్లుపై శనివారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రె వెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, న్యాయవ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ప్ర త్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డీ వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను, 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి భారత ప్రభుత్వం ఆమోదం కొరకు పం పడం జరిగిందని అధికారులు మంత్రి పొంగులేటికి తెలిపారు. అయితే, ఈ బిల్లుపై భారత ప్రభుత్వం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పం పించడం జరిగిందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చా రు. ఈ నేపథ్యంలోనే 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకొని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్దత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికా రులకు మంత్రి పొంగులేటి సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు.

**మార్కెట్ ధరల సవరణపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది, అక్కడ హేతుబద్ధంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించాలని ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్‌లకు స్టాంప్ డ్యూటీ ఒకే విధంగా ఉందని, పాత అపార్ట్‌మెంట్లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి విధి, విధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# థాక్రే సోదరుల ఐక్య గర్జన

**1వ పేజీ తరువాయి**

2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారనుంది. ఈ కార్యక్రమంలో రాజ్ థాక్రే మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆంగ్ల మాధ్యమంలో చదువు కోవడం ద్వారా మన పిల్లలు సరైన విషయాలు నేర్చుకొనే అవకాశం లేకుండా పోతోందని మోడీ ప్రభు త్వం తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండి పడ్డారు. దక్షిణ భారత దేశంలో ఎందరో సినీనటులు, రాజకీయ నాయకులు ఇంగ్లీష్ మీడియం లో చదువుకున్నప్పటికీ తమ మాతృభాషలైన తెలుగు, తమిళం వంటి భాషల విషయంలో ఎంతో గర్వంగా ఉంటారన్నారు. అలాగే మహారాష్ట్ర నేతలకు, ప్రజలకు కూడా త మ భాషపై అభిమానం ఉంటుందని పేర్కొన్నారు. తమకు హిం దీ భాషపై వ్యతిరేకత ఎప్పుడూ లేదని రాజ్ అన్నారు. అయితే ఇతరులపై ఆ భాషను బలవంతంగా రుద్దాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# పెండింగ్స్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ

**వికారాబాద్ జూలై, 5 (సూర్యసేన ప్రతినిధి):** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చెయ్యాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని నిరసన తెలియజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ మాట్లాడుతూ... గత 6 ఏళ్లుగా రాష్ట్రం లో ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్స్ విడుదల చేయలేదని, దాదాపు 8400 కోట్ల రూపాయలకు పైగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్స్ విడుదల చెయ్యకపోవడం వల్ల ఇంటర్, డిగ్రీ, బిటెక్, MBBS నర్సింగ్ చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. తమ విద్యను పూర్తి చేసుకొని ఉన్నత విద్యకు వెళ్లాలంటే సర్టిఫికెట్స్ కచ్చితంగా అవసరం కావడంతో ప్రైవేట్ కళాశాలలు ఫీజు రీయింబర్స్ మెంట్ రాలేదు కాబట్టి, కాలేజీ ఫీజు మొత్తం కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తున్నారన్నారు. దీని వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్స్ విడుదల చేస్తామని బహిరంగంగా ప్రకటించి ఏడాది గడుస్తున్నా విడుదల చేయని దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వాలు మారినా పాలన మారడం లేదని, ప్రభుత్వం, అధికారులు స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు




రీయింబర్స్ మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చెయ్యాలని, లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తాము విద్యార్థులతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, జిల్లా కమిటీ సభ్యులు అభిషేక్, సిద్దార్థ తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కెటిఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లెలే అంగికరించట్లేదు: సీతక్క



**హైదరాబాద్, జూలై, 5 (సూర్యసేన ప్రతినిధి):** అసెంబ్లీలో చర్చకు రావాలని తమ సిఎం రేవంత్ రెడ్డి అన్నారని మంత్రి సీతక్క తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు అర్థం కానట్లుందని అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సవాల్ విసిరింది కెటిఆర్ కాదని, మాజీ సిఎం కెసిఆర్ కు అని తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ ఇప్పటికే చచ్చిపోయిందని ఎద్దేవా చేశారు. కెటిఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లెలే అంగికరించట్లేదని, కెటిఆర్ తమ నాయకుడే కాదని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇంటర్వ్యూలో చెప్పిందని సీతక్క పేర్కొన్నారు.




# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ

### - మెను అమలు పర్చాలి...
### - జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు





**సూర్యాపేట, జూలై 05 (సూర్య సేన):** విద్యార్థులకి మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు తెలిపారు. శనివారం సూర్యాపేట మండలం బాలేంల లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బియ్యం నాణ్యత పరిశీలించారు. అలాగే స్టాక్ వివరాలు, కూరగాయలు, వంట సామాగ్రి పరిశీలించారు. వంట గదుల నందు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి





**గరిడేపల్లి ప్రతినిధి, జూలై 05 (సూర్య సేన):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య అఖిలభారత రైతుకూలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావు పిలుపునిచ్చారు. ఈ సార్వత్రిక సమ్మెలో అఖిలభారత రైతుకులిసంఘం తో పాటు ఇతర ప్రజా సంఘాలు కూడా క్రియాశీలకంగా పాల్గొంటున్నాయి.

రైతులు పండించిన పంటలకు ప్రకటించిన మద్దతు ధరకు చట్ట భద్దత లేకపోవడంతో ఎకరానికి కనీసం 15 వేల రూపాయలు నష్టపోతున్నారు అని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులన్నీ 4 కోడులుగా మార్చడంతో సంఘాలు తమ నిరసనలు తెలిపే హక్కులను కోల్పోతున్నవి కావున వీటన్నింటికీ వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కర్షకులు మేధావులు సానుభూతిపరులు విధిగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం సీనియర్ నాయకులు మా చిట్టి అంజయ్య చనగాని పెద్ద సాంబయ్య చామకూరి వెంకటయ్య కారంగుల బ్రహ్మయ్య వల్లపు దాసు వెంకటయ్య రాములు రమేష్ అంబటి వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వారం సొసైటీలో కాంగ్రెస్ పార్టీ అరాచకం

**గరిడేపల్లి ప్రతినిధి, జూలై 05 (సూర్య సేన):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం సొసైటీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ అరాచకం సృష్టించి గతంలో పిఎసిఎస్ చైర్మన్ గా మెజారిటీ సభ్యులతో వీరంరెడ్డి శంబిరెడ్డి రెండుసార్లు కావాలని అవిశ్వాస తీర్మానం పెట్టిన కూడా రెండుసార్లు నెగ్గటం జరిగినదిఅని వీరం రెడ్డి సెమి రెడ్డి అన్నారు. శనివారం గరిడేపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సంబంధిత డైరెక్టర్లు సిగ్గుతో తలదించుకొని రాజీనామా చేయడం జరిగింది, రాజీనామా చేసిన వారిని సూర్యపేట డిసిఓ గా పనిచేస్తున్న పద్మజ కాంగ్రెస్ పార్టీలో చేరితేనే నీ పదవి ఉంటది లేకుంటే నిన్ను తొలగించటం జరుగుతుంది అని చెప్పటం జరిగినది, ఒక అధికారిగా కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా మారి ఈరోజు కాంగ్రెస్ పార్టీలో రాజీనామా చేసిన డైరెక్టర్లను కార్యవర్గంలోకి తీసుకొని అధికార పార్టీ వాళ్ళ అండదండలతో దీనిని దుర్వినియోగం చేయటం జరుగుతుంది, రాబోయే రోజులలో మా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది మా కార్యకర్తలకు జరిగే అన్యాయాన్ని తప్పకుండా బుద్ధి చెబుతాం, 6 గ్యారంటీలు హామీ ఇచ్చి నెరవేర్చకుంట బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మీద అక్రమ కేసులు బనాయించి చిత్రహింసలు చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారు... ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు



కృష్ణ నాయక్, హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,గరిడేపల్లి మండలం వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కీతవారిగూడెం మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు ,సర్వారం పిఎసిఎస్ డైరెక్టర్లు గూగులోతు హేమ్లా నాయక్, నెట్టే రాజ్యం, నందిపాటి ముత్తమ్మ, కందుల గోవిందరెడ్డి, గరిడేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండలం నెట్టే సైదయ్య,మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కీత నాగరాజు, మండల సోషల్ మీడియా నాయకులు తెలపాటి నరేష్, కీతవారిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, నాయకులు సుక్క, సాయి మాజీ నీటి సంఘం డైరెక్టర్ గుగులోతు వెంకట్రామ, గ్యార కుంట తండా గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు నరేందర్, సాంపూ నాయక్ ,నాగరాజు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా సూర్యాపేట ను తీర్చిదిద్దుకుందాం

### - 2.8 లక్షల విలువగల 11KG గంజాయి సీజ్ చేసి ఇద్దరు నింధితులను అరెస్ట్ చేసిన కోదాడ రూరల్ పోలీసులు
### - జిల్లా CCS, కోదాడ రూరల్ పోలీసు సంయుక్తంగా రైడ్ - గంజాయి సరఫరా, అమ్మకం, వినియోగం చట్టరీత్యా నేరము
### - సమాచార వనరులు ఏర్పాటు చేసుకున సమర్ధవంతంగా పని చేస్తున్నాం
### - ప్రభుత్వ ఆదేశాల మేరకు గంజాయి ని రూపుమాపడం కోసం కృషి చేస్తున్నాం. - జిల్లా ఎస్పీ కె. నరసింహా ఐపిఎస్

**సూర్యాపేట క్రైమ్, జూలై 05 (సూర్య సేన):** గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహా ఐపిఎస్ అన్నారు శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**నింధితులను అరెస్ట్ చేసిన తేదీ & స్థలము:**
తేదీ: 04.07.2025, మధ్యాహ్నం 01:00 గంటలకు, దొరకుంట గ్రామ శివారులో ఇండస్ట్రియల్ ఏరియా లో ఐచర్ ట్రక్ షోరూమ్ వెనుకాల గల ఖాళి స్థలము లో గల పొదల వద్ద.

**నిందితుల వివరములు:**
1.అడప రాకేష్ వయస్సు 20 సం//లు, వృత్తి: డ్రైవర్, నివాసం: దోరకుంట గ్రామము, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా. ఇతనిపై 2023 సం.లో కోదాడ రూరల్ PS నంధు గంజాయి కేసు నమోదైనది.
2.వనపర్తి సాయి ఏ సాయికుమార్ వ//21 సం//లు, వృత్తి: విద్యార్థి(ఇంటర్ పూర్తి అయినది), నివాసం: శ్రీరంగాపురం, కోదాడ టౌన్ సూర్యాపేట జిల్లా. (గతంలో కేసులు నిర్ధారణ కాలేదు)

స్వాధీనము: 2.8 లక్షల విలువగల 10KG గణజాయి, 2 సెల్ ఫోన్స్

మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి మన సమాజం నుండి డ్రగ్స్ ను డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి, దీనికోసం జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుంది అన్నారు. గంజాయి రవాణా వినియోగము అమ్మకం లాంటి కేసుల్లో ఉన్న వారి అందరికీ కౌన్సిలింగ్ లు ఇస్తున్నాము. యువత దీని నుండి అప్రమత్తంగా ఉండాలి ఎవరైనా అలవాటు చేయాలని ప్రయత్నిస్తే అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని ఎస్పి కోరారు. గంజాయి సరఫరా, వినియోగం, రవాణా కు పాల్పడుతున్న వారి సమాచారం పోలీసు వారికి ఇవ్వాలి, ఇలాంటి వారిపై ఎన్డిపిఎస్ చట్టము ప్రకారం కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి నిరంతర నిఘా ఉంచుతామని తెలిపినారు.

**కేసు వివరాలు:**
మొదటి నిందితుడైన అడప రాకేష్ ఇంటర్మీడియట్ చదివే సమయంలోనే తన స్నేహితుల ద్వారా గంజాయి సేవించడం అలవాటు చేసుకున్నాడు. ఇంటర్ అనంతరం వారి ఆర్దిక పరిస్థితులు బాగోలేక చదువు మానివేసి




ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. 2023 వ సంవత్సరంలో కోదాడ రూరల్ పోలీస్ వారు ఇతని వద్ద గంజాయి పట్టుబడి చేసి కేసు నమోదు చేసి జైలుకు పంపించగా జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత కొద్ది రోజులు గంజాయి సేవించడం మానివేసినాడు. గత 10 రోజుల క్రితం కోదాడ రూరల్ పిఎస్ గంజాయి కేసులో వాయిదాకు హాజరుకావడానికి సూర్యాపేట కోర్టుకు వెళ్లగా అక్కడ కోర్టు వాయిదా గురించి ఒడిస్సా రాష్ట్రం నుండి వచ్చిన ఒక వ్యక్తి పరిచయమైనాడు. అతను కూడా గంజాయి కేసు వాయిదా గురించి వచ్చినాడని తెలుసుకున్న తర్వాత ఆడప రాజేష్ తనకు గంజాయి తాగటానికి, అమ్మటానికి కావాలని ఆతనిని అడగగా అతను జూన్-29 ఆదివారం రోజు ఒడిస్సా రాష్ట్రంలో కలిమెళ్ళలో శివ మందిర్ గుడి వద్దకు రమ్మని చెప్పినాడు. అతను చెప్పినట్లుగా తేదీ 28.06.2025 రోజు రాజేష్ ఒడిస్సా రాష్టం లో అతను చెప్పిన అడ్రస్ కలిమెల శివ మందిర్ గుడి వద్దకు వెళ్ళి తేదీ. 29.06.2025 రోజు ఉదయం అతనిని కలిసి అతని వద్ద నుండి సుమారు 11 కేజి ల గంజాయి (6 ప్యాకెట్లు) ను రూ. 11000/- రూపాయలకు కొనుగోలు చేసుకొని అక్కడినుండి ఎవరికి దొరకాకుండా వచ్చేందుకు లారీలలో మరియు బస్ లో తన మార్చుకుంటూ తేదీ 30.06.2025 రోజు దొరకుంట గ్రామానికి వచ్చి గంజాయి తన ఇంట్లో పెడితే తన అమ్మ తిడుతుందని మరియు పోలీసు వారు పట్టుకుంటారు అని అట్టి గంజాయిని దొరకుంట గ్రామ శివారులో గల ఇండస్ట్రియల్ ఏరియా కి వెళ్ళు దారిలో ఐచర్ ట్రాక్టర్ షోరూం వెనుక ఖాళీ స్థలంలో చెట్ల పొదల మధ్య దాచిపెట్టి లో వద్ద తరచూ గంజాయి కొనుగోలు చేసే రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ కు తేదీ. 02.07.2025 రోజు ఫోన్ చేసి గంజా తీసుకొని వచ్చిన విషయం చెప్పగా తేదీ. 04.07.2025 రోజు మధ్యాహ్నం సమయములో రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ మొదటి నిందితుడి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేయడానికి రాగా వారిద్దరూ కలిసి గంజాయి దాచిన చోటుకు వెళ్ళి ఆడప రాకేష్ అట్టి గంజాయిలోనుండి సుమారు (01) కేజీ గంజాయిని వనపర్తి సాయి కుమార్ కు ఇవ్వగా అదే సమయంలో పోలీసు వారు వారిద్దరినీ పట్టుబడి చేసి మొదటి నిందితుడైన ఆడప రాకేష్ వద్ద నుండి (05) ప్యాకెట్ల గంజాయి మొత్తం బరువు (09) కేజీల (900) గ్రాములు, ఒక సెల్ ఫోన్ మరియు రెండవ నిందితుడైన వనపర్తి సాయి కుమార్ వద్ద నుండి (925) గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ ను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్టు చెయ్యడం జరిగింది. ఇట్టి గంజాయి విలువ సుమారుగా రూ 2.80 లక్షలు వరకు ఉంటుంది. పైన తెలిపిన నేరస్తులను కోర్టు నందు హాజరు పర్చడం జరుగుతుంది. ఇట్టి స్పెషల్ టాస్క్ లో బాగా పని చేసిన సిఐ జి.రజితా రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్,కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్ రెడ్డి, సిసిఎస్ ఎస్ఐ హరికృష్ణ, సిసిఎస్ సిబ్బంది శ్రీనివాస్, కరుణాకర్, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, మహిళా హొమ్ గార్డ్ మంజుల, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది జానీ, లక్ష్మయ్య లను, రూరల్ పిఎస్ సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్ లింగరాజు, కానిస్టేబుల్ ప్రవీణ్ లను ఎస్పీ అభినందించి రివార్డ్స్ అందించారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతనకమిటీ ఎన్నిక: చైర్మన్‌గా పెండెం ముత్యాలు గౌడ్

**గరిడేపల్లి ప్రతినిధి, జూన్ 05 (సూర్యసేన):** గరిడేపల్లి లోని సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. రాష్ట్ర సహకార సంఘం రిజిస్టర్ మరియు కమిషనర్ సర్వారం వ్యవసాయ సహకార సంఘం ను అన్ అఫీషియల్ కమిటీని నియమిస్తూ జీవో జారీ చేయడం జరిగింది. ఇట్టి జీవో ఆధారంగా జిల్లా సహకార అధికారి సూర్యాపేట, పర్సన్ ఇంచార్జ్ కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు గా చైర్మన్గా ఎన్నికైన పెండెం ముత్యాలు గౌడ్ తెలిపారు. వైస్ చైర్మన్ గా గుమ్మడిల్లి కృష్ణకుమారి డైరెక్టర్లుగా దొంతగాని ఎల్లయ్య పెండ్యం కోటేశ్వరరావు ఎడవల్లి వెంకటరెడ్డి. సుధాకర్ రెడ్డి. రమేష్. యోహాను కొత్త చంద్రారెడ్డి. గట్టికుప్పల లక్ష్మారెడ్డి.నూతన పాలకవర్గ కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ




**హుజూర్నగర్ ప్రతినిధి, జూలై 05 (సూర్య సేన):** నిరుపేదల వైద్యం ఖర్చులుసీఎంఆర్ఎఫ్ చెక్కులు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని మాధవరయిన గూడెం 28వ వార్డుకు చెందిన చింతల చెరువు లావణ్య రూ 52,500. మంచాల శివకృష్ణ రూ.80,000, మోదాల రవితా రూ.60,000, చింతల చెరువు లింగయ్య రూ.60,000లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు రాగా వారికి మొత్తం రెండు లక్షలా యాభై రెండు వేల అయిదు వందల (2,52,500/-) విలువ గల చెక్కులను వార్డ్ ఇంఛార్జ్ మోదాల సైదులు, నందిగామ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మెంబర్ మోదాల వెంకన్న, మహిలా అధ్యక్షురాలు చెప్పిడి సావిత్రి, కాంగ్రెస్ నాయకులు మేకల సైదులు, సంజీవరావు, అనీఫ్ తో కలిసి లబ్దిదారులకు అందజేశారు.

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో ముగిసిన శ్రీ వారాహి నవరాత్రోత్సవములు

**సూర్యాపేట కల్చరల్, జూలై 05 (సూర్య సేన):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం లో జూన్ 26 న ప్రారంభమైన శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు శనివారం తో ముగిసినవి. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ 10 వ రోజు శ్రీ మహా వారాహిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అందులో భాగంగా ప్రత్యేక గాజుల పూజ నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి వడి బియ్యం పోశారు. మహాగణపతి, లక్ష్మీ గణపతి, నవగ్రహ, కాలభైరవ సహిత వారాహి మాత మూల మంత్ర హెూమం నిర్వహించి సంపూర్ణ పూర్ణాహుతి నిర్వహించారు.మంత్ర పుష్పము నిర్వహించి 9 రోజులు గా ప్రతిష్టించిన మహా కలశము ఉద్వాసన చేశారు. మాలలు వేసుకున్న స్వాములకు మాల విసర్జన నిర్వహించారు. అనంతరం5భక్తులకు



అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నూక వెంకటేశ్వం గుప్తా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురలీధర్ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## సంపాదకీయం

ఆదివారం, జూలై 6, 2025

## అవినీతి జాడ్యానికి మందేది?

అక్కడ జరిగింది పండుగ, జాతర ఉత్సవాలు కాదు. ప్రభుత్వాధినేతల, రాజకీయ నాయకుల పర్యటనలు కావవి. ఆనందోత్సవాల కేరింతలు, మిరుమిట్లు కొలిపే పటాకుల హంగామా మధ్య ఊరు ఊరంతా సంబరాలు కోలాహలం. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి తహసిల్దార్ ఎసిబికి పట్టుబడిన వ్యవహారంలో ప్రజలు స్పందించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ లంచగొండి ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసి ప్రజలను పీడించిన తీరుతో ప్రజలు ఆ సంఘటన పట్ల ప్రదర్శించిన ఆహాభావాలు వారు ఎంత విసిగిపోయారో స్పష్టం చేస్తాన్నవి. రెవెన్యూ, హౌమ్, పురపాలక పట్టణ అభివృద్ధి, నీటిపారుదల, స్టాంపులు రిజిస్ట్రేషన్లు మొదలుగు విభాగాలలో రోజురోజుకూ అవినీతి వేళ్లూనుకుపోతోంది. సెటిల్మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు మారుతున్నాయని, సివిల్ పంచాయితీలకు కేంద్రాలుగా వాటిని పోలీసులు మార్చుతున్నారని ఇటీవల హైకోర్టు తీవ్రమైన ఘాటు వ్యాఖ్యలు చేసింది. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో పోలీస్ స్టేషన్లలో జరిగే అవినీతి దందాలు మరోసారి చర్చకు వస్తున్నాయి. రాష్ట్రంలోని పలు మెడికల్ కాలేజీలు (%వీవసఱ- ఝశ్రీ జశీశ్రీశ్రీవస్త్రవం%) అడ్డదారుల్లో అనుమతులకోసం అనుకూల నివేదికలు ఇవ్వడానికి జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసి) అధికారులకు లంచాలు ఇచ్చిన విషయంలో సిబిఐ కేసు నమోదు కావడం అవినీతి పరాకాష్ఠకు మచ్చుతునక. 2025 తొలి అర్ధ సంవత్సరంలో (జనవరి -జూన్) ఎసిబి కేసుల పురోగతిని ఎసిబి డైరెక్టర్ జనరల్ కార్యాలయం జులై 1న ప్రకటన విడుదల చేసింది. ఎసిబి ప్రకటన వెలువడిన నాడే తలకొండపల్లి ఎంఆర్ఓ పట్టుబడి రెండో అర్ధ సంవత్సరంలో మొదటి కేసుగా నమోదు కావటం అక్రమార్కుల బరితెగింపు తనాన్ని సూచిస్తోంది. ఈ ఏడాది ఆరు నెలల కాలంలో ఎసిబి 126 కేసులను నమోదు చేసి 125 మందిని అరెస్టు చేసింది. రూ 24,57,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో రూ. 27,66,60,526 కోట్ల రూపాయల ఆస్తులను వెలికి తీసినట్లు ఎసిబి ప్రకటించింది. ప్రతి నిత్యం ఏదో ఒక శాఖకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులకు పట్టుబడుతున్నప్పటికీ అవినీతి తిమింగలాల్లో మార్పు రావడం లేదు. ప్రతిరోజు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో అవినీతి సంఘటనలకు సంబంధించి పుంఖాను పుంఖాలుగా కథనాలు వస్తున్నప్పటికీ ఏమాత్రం సిగ్గు, భయం లేకుండా ప్రజల ముందు బిచ్చగాళ్ల లెక్క చేతులు చాపుతున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులలో ఎసిబి జరిపిన దాడులలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ఇఎన్‌సి, ఇఇ, హెచ్ఎండిఎ టౌన్ ప్లానింగ్ మాజీ డైరెక్టర్‌ల వందల కోట్ల రూపాయల అక్రమ ఆస్తులు బహిర్గతం కావడంతో ప్రజలు ఉద్యోగులను ఈసడించుకునే పరిస్థితులు నెలకొన్నాయి. బడా కాంట్రాక్ట్ సంస్థలు చేసే నాసిరకం పనులు గుడ్డిగా ఆమోదించినందులకు, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులను ఇచ్చినందులకు ప్రతిఫలంగా కోట్ల రూపాయల అక్రమ ఆస్తులను పోగేసుకున్నారు.

రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా ఇది జరిగే పని కాదు. ఎసిబి లెక్కల ప్రకారం రోజురోజుకు కేసులు పెరుగుతున్నాయే తప్ప ఏమాత్రం తగ్గటం లేదు. 2024లో అవినీతి నిరోధక శాఖ 152 కేసులను నమోదు చేస్తే ఈ ఏడాది తొలి అర్ధ భాగంలోనే 126 కేసులను నమోదు చేసింది. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో (జనవరి -మార్చి) ఎసిబి 52 కేసులు నమోదు చేస్తే రెండో త్రైమాసికంలో (ఏప్రిల్ %-% జూన్) 74 కేసులను నమోదు చేసింది. అంటురోగం కంటే వేగంగా అవినీతి సమాజాన్ని, వ్యవస్థలను, ప్రజలను కబళిస్తోంది. ప్రజలు పన్నుల రూపేనా చెల్లిస్తున్న సొమ్ము నుండి వేలాది రూపాయల వేతనం పొందుతూ ప్రజలకు సేవ చేయాల్సిన ఉద్యోగులు అది చాలదన్నట్లు అధిక సంపాదనకు అడ్డదారులు తొక్కుతున్నారు. అవినీతి అక్రమార్కుల ప్రవర్తన ఫలితంగా ఉద్యోగ వర్గాలు సమాజంలో తలదించుకునే పరిస్థితులను కల్పిస్తున్నారు. ఉద్యోగ నిర్వహణ, ప్రజాసేవ పక్కన పెట్టి అక్రమార్జనే అసలు పనిగా పెట్టుకుని ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తున్నారు. అవినీతి అనకొండల దోపిడికి సామాన్యుడు ఏదో ఒకచోట బలవుతూనే ఉన్నాడు. లంచాలకు రుచి మరిగిన ఉద్యోగులను ఏటా వందల మంది అవినీతి నిరోధక శాఖకు చిక్కుతున్నా పరిస్థితులలో మార్పు రావటం లేదు. వాస్తవానికి అవినీతి అక్రమాలు తెరమాటున నిత్యకృత్యమై పోతున్నా తెరమీదకు వచ్చేవి కొన్ని మాత్రమే.

సూర్యసేన

దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం

సంప్రదించండి: 9951241048

### మీడియాపై దాడుల జోరు...

# పార్టీల దారులు వేర్వేరు!

ప్రతిపక్షం బలంగా ఉన్నా, బలహీనపడిపోయినా, అసలు ప్రతిపక్షం లేకపోయినా ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర నిర్వహించేది మీడియా. ప్రజా సమస్యల మీద గొంతెత్తే విషయంలో ప్రతిపక్షాలు, మీడియా రెండిటి బాధ్యత, పాత్ర ఒక్కటే. అందుకే ప్రముఖ పత్రికా సంపాదకుడు నార్ల వెంకటేశ్వరరావు 'పత్రికొక్కటున్న పదివేల సైన్యంబు, పత్రికొక్కటున్న మిత్రకోటి' అన్నారు. ఒక పత్రిక పదివేల సైన్యంతో సమానం అంటారు. అలాగే ఒక పత్రిక ఉంటే కోటిమంది మిత్రులున్నంత బలం అంటారు. ఆ పదివేల సైన్యం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, ఆ కోటిమంది మిత్రులూ ప్రజల తరఫున నిలబడి పోరాడటానికీ అని నార్ల వారి అభిప్రాయం, అభిమతం కూడా. మామూలుగా ప్రభుత్వ వ్యవహార శైలిని మీడియా విమర్శనాత్మకంగా చూస్తుంది. తప్పొప్పులను బేరీజు వేస్తుంది. ప్రభుత్వాలు సరైన బాటలో నడిచే విధంగా సలహాలు, సూచనలు ఇస్తుంది. సహజంగానే అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ పక్షాలకు మీడియా అవసరం పెద్దగా రాదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మీడియా గుర్తుకొస్తుంది. ఇదంతా ఒకప్పటి మాటేమో అనిపిస్తుంది. ఇప్పుడు అన్నీ మారిపోయాయి. రాజకీయ పార్టీలు మీడియాను వేలుపట్టుకుని నడిపించే పరిస్థితి వచ్చింది. మీడియా ఏం చేయాలో రాజకీయ పక్షాలు చెప్పే పరిస్థితి దాపురించింది. అన్నీ తారుమారు, కలగాపులగం. రాజకీయాలకు, మీడియాకు మధ్య ఉండవలసిన సన్నటిగీత ఎప్పుడో చెరిగిపోయింది. ప్రతిపక్షం వైపు.. అంటే ప్రజా పక్షాన నిలబడవలసిన మీడియా అధికార పక్షాల తరఫున వకాల్తా తీసుకుంటున్న పరిస్థితి. అలాగే తమకు ఇష్టమైన మీడియా మీద ఈగ వాలితే కూడా సహించలేని స్థితి కొన్ని అధికార పక్షాలది. మొత్తానికి పరిస్థితి విచిత్రంగా తయారైంది. ప్రస్తుత పరిస్థితికొస్తే, 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, అప్పటివరకూ ఉద్యమ సంస్థగా ఉన్న టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ఓ రెండు చానళ్లను 10 కిలోమీటర్ల లోతు గొయ్యి తవ్వి పాతి పెడతానన్నారు. ఆ దెబ్బతో ఆయన పార్టీ అధికారంలో ఉన్న దాదాపు పది సంవత్సరాల్లో మీడియా చాలావరకు భయభక్తులతోటే మెలిగింది.

అందుకు కారణం చాలావరకు ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభమైన మీడియా సంస్థలు, వాటి కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాద్‌లోనే ఉండడం, దాదాపుగా అవన్నీ ఆంధ్రప్రాంతంవారి యాజమాన్యంలోనే ఉండడం కావచ్చు. తెలంగాణ ఉద్యమకాలంలో ఈ మీడియా సంస్థలు మనస్ఫూర్తిగా ఉద్యమానికి అనుకూలంగా ఎప్పుడూ లేవు. పైగా ఉద్యమం విచ్ఛిన్నం కావాలని కోరుకున్నవే. అయితే మీడియా ప్రభావానికి ఏమాత్రం లొంగని ఆనాటి తెలంగాణ ప్రజానీకం ఒక్క తాటిమీద నిలబడి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నది. తెలంగాణ రాష్ట్రం రావడం, ఆ రాష్ట్ర సాధనకోసం ఉద్యమించిన పార్టీ అధికారంలోకి రావడం, అధికారంలోకి వచ్చిన వెంటనే కెసిఆర్ ఆ మీడియా సంస్థలను 'ఖబడ్దార్ పాతిపెడతా' అని హెచ్చరించడం కారణంగా, ఇక్కడ వ్యాపారాలు చేసుకోవాలి కాబట్టి ఈ మీడియా యాజమాన్యాలన్నీ అణిగిమణిగి ఉన్నట్టే నటించాయి. మళ్లీ మాట్లాడితే పోటీలు పడి ప్రభుత్వానికి బాకాలుగా కూడా మారాయి. గత పది సంవత్సరాల మీడియా వ్యవహారశైలి (బిహేవియర్) గనుక చూసినట్లయితే తెలంగాణలో ఒళ్ళు దగ్గర పెట్టుకుని ప్రవర్తించిన మీడియా ఆంధ్రప్రదేశ్ కు వెళ్లేసరికి ముఖ్యంగా గత ఐదేళ్లు, అక్కడి పాలక పక్షాన్ని ఎప్పుడు దింపేద్దామా అన్న పద్ధతిలోనే వ్యవహరించింది. తెలంగాణ ముఖ్యమంత్రి లాగా కాకుండా అక్కడ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి వాటి వ్యవహార శైలిని తీవ్రంగా దుయ్యబట్టడంవరకే పరిమితమై ఉండటం అందుకు కారణం. తెలంగాణలో ప్రభుత్వానికి అణిగిమణిగి ఉండకపోతే తమ వ్యాపారం సాగదని తెలుసు, తమ పప్పులు ఇక్కడ ఉడకవని తెలుసు. ఇక్కడ కూర్చొని ఆంధ్రలో ఉన్న సర్కారు మీద ఎన్ని అవాకులు చవాకులైన పేలవచ్చు. ఇప్పటివరకు జరిగింది ఇదే. ఈ మీడియా సంస్థలు కూడా రాజకీయ నాయకులకంటే ఏం తీసిపోలేదు. సమయంకోసం వేచి ఉన్నాయనుకోవాలి. ఆ సమయం రానే వచ్చింది. 2023లో తెలంగాణలో అధికారం మార్పిడి జరగడం, ఆ తరువాత ఆరు మాసాల్లోనే 2024లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధికార మార్పిడి జరగడంతో ఈ మీడియా సంస్థలకు పట్టపగ్గాలు లేకుండా పోయింది. ఒకటి రెండు మినహాయింపులు ఎక్కడైనా ఉండొచ్చు కానీ దాదాపుగా ఆంధ్ర ప్రాంతం వారి యాజమాన్యంలో ఉన్న మీడియా సంస్థలన్నీ అవి తెలుగు దినపత్రికలు కావచ్చు లేదా తెలుగు న్యూస్ ఛానళ్ళు కావచ్చు.. రెండు రాష్ట్రాల్లో ప్రతిపక్షంలో కూర్చున్న పార్టీలు భారత రాష్ట్ర సమితి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండిటి మీద తమ ప్రతాపం చూపించాలని నిర్ణయించినట్టు అర్థం అవుతున్నది. సంవత్సర కాలంగా అదే జరుగుతున్నది. సత్యాన్వేషణ లక్ష్యంగా ఉండాల్సిన మీడియా వ్యాపారంగా మారిపోయింది. సరే, అది ఒక అనివార్యత, అంగీకరించక తప్పదు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు భారతదేశం అంతటా, ముఖ్యంగా జాతీయ మీడియాను చూసినా కూడా భారీ పెట్టుబడులతో, అధిక వ్యయంతో కూడుకున్నది కాబట్టి ఇది వ్యాపారంగానే మారింది. కనీస వ్యాపార నీతిసూత్రాలను కూడా గాలికి వదిలేసి అధికారానికి దాసోహం అనే విధంగా తయారయింది మీడియా. అక్కడివరకే అయితే బాగుండేది. వ్యాపార ప్రయోజనాలకోసం, సంపాదనకోసం మాత్రమే అర్రులు జాస్తే అర్థం చేసుకోవచ్చు. కానీ ప్రస్తుతం మీడియాతో వచ్చిన సమస్య ఏమిటంటే పూర్తిగా రాజకీయరంగులు ఒంటినిండా పులుముకోవడం. జాతీయ స్థాయిలో మీడియా చూడండి.. ఇంతకుముందు చెప్పినట్టు కొన్ని మినహాయింపులు ఉండవచ్చు కానీ మెజారిటీ మీడియా సంస్థల్ని విమర్శకులు ముద్దుగా 'గోదీ మీడియా' అని పిలుచుకుంటున్నారు. గోదీ మీడియా అంటే అధికార పక్షాల ఒళ్లో కూర్చొని వాళ్ళు చెప్పింది రాయడం, రాసిచ్చిందే చదవడం అని అర్థం. రెండు తెలుగు రాష్ట్రాల దగ్గరికి వచ్చేసరికి మీడియా జాతీయ స్థాయిలో లాగా కాకుండా అధికారంలో ఎవరున్నా ఒక్క నాయకుడికోసమే పనిచేస్తూ ఉండటం. ఆ నాయకుడిని గద్దె నెక్కించడంకోసం తాపత్రయపడటం కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఏవిధంగా అయితేనేం ఆ కోరిక నెరవేరింది. అక్కడ జరుగుతున్న నిర్వాకం సరిపోలేదని ఆ నాయకుడిని తెలంగాణకు కూడా తెచ్చే ప్రయత్నంలో భాగంగానే మీడియా వ్యవహార శైలి ప్రస్తుతం ఉన్నదనే విమర్శలు ఎదుర్కొంటున్నది. ఇటీవల తెలంగాణలో జరిగిన కొన్ని సంఘటనలు ఈ విమర్శలకు బలాన్ని చేకూరుస్తున్నాయని అనిపించక



మానదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024లో అధికారంలోకి రాగానే మళ్ళీ తెలంగాణలో పార్టీని బలోపేతం చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. కారణాలు ఏవైనా, 2015 తరువాత తెలంగాణలో ఆయన పార్టీ నిర్వీర్యం అయిపోయింది. 2018లో కాంగ్రెస్, కమ్యూనిస్టులతో కలిసి మళ్ళీ ఒకసారి తెలంగాణలోకి ప్రవేశించే విఫల ప్రయత్నం చేసారు. ఆయన నాయకత్వంలోని తెలుగుదేశంతో పొత్తు లేకపోతే ఆ ఎన్నికల్లోనే కాంగ్రెస్ తెలంగాణలో గెలిచి ఉండేదన్న మాటను కొట్టి పారేయడానికి వీలులేదు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు చూద్దాం. 2024లో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే అక్కడ ఒక ఆంగ్ల దినపత్రిక కార్యాలయంమీద రాజకీయ కార్యకర్తలు దాడి చేసి విధ్వంసం సృష్టించారు. ఇటీవల ఆ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఒక ప్రముఖ తెలుగు దినపత్రిక కార్యాలయాల మీద గుంపులుగుంపులుగా రాజకీయ కార్యకర్తలు దాడి చేసి ఒకే తరహాలో విధ్వంసానికి పాల్పడ్డారు. మీడియా మీద దాడి జరిగినప్పుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రభుత్వంలోని పెద్దలు నిమ్మకు నీరెత్తినట్టు ఉండిపోయారు ఈ రెండు సందర్భాలలో. తాజాగా తెలంగాణలో ఒక టివి చానల్ కార్యాలయం మీద కొందరు రాజకీయ కార్యకర్తలు దాడి చేసి విధ్వంసం సృష్టించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని పెద్దలంతా ఆగమేఘాల మీద స్పందించారు. ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కుమారుడయిన మరో ప్రముఖ మంత్రి ఆ దాడిని ఖండించారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న కొన్ని మీడియా సంస్థలకూ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న పార్టీకి మధ్య ఉన్న సంబంధం ఇక్కడే అర్థం అవుతున్నది. మీడియా మీద భౌతిక దాడులను ఎవరయినా ఖండించాల్సిందే. కానీ ఈ దాడులు ఎందుకు జరుగుతున్నాయనే విషయం విస్మరించడానికి వీలు లేదు కదా. కొద్ది మాసాలక్రితం రైతునని చెప్పుకుని ఒక వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దుర్భాషలాడి, అవకాశం దొరికితే చంపేస్తానని బెదిరించిన సంఘటన అనంతరం మీడియా పేరుతో జరుగుతున్న వ్యక్తిత్వ హననం గురించి రాష్ట్రంలో పెద్దయెత్తున చర్చ జరిగింది. ఆ కేసులో ఇద్దరు మహిళలు అరెస్ట్ కూడా అయ్యారు. అప్పుడు ఎందుకో ఆంధ్రప్రదేశ్ పాలకులు నోరు మెదపలేదు. ఇప్పుడు ఇంతకూ ఈ మీడియా సంస్థ మీద దాడి ఎందుకు జరిగింది? ఏ విశ్వసనీయతా లేని సామాజిక వేదికలతో పోటీపడి, ఒక రాజకీయ నాయకుడిని అప్రతిష్ఠ పాలు చెయ్యడానికి కొందరు మహిళల పేర్లను అందులోకి లాగి సంచలనంకోసం నిరాధారమయిన వార్తలకు తప్పుడు థంబ్ నెయిల్స్ పెట్టినందున ఆ నాయకుడి అనుయాయులో, అభిమానులో దాడి చేసారు. దాడి తప్పే, మరి ఆ చానల్ చేసింది గొప్ప పనా? తమ ముఖ్యమంత్రి మీద, ఇతర పార్టీ నాయకుల మీద మీడియా పేరుతో ఇటువంటి అడ్డగోలు రాతలు, మాటలూ జరిగి ఎంతో కాలం కాకముందే ఆ విషయం మరిచిపోయి కాంగ్రెస్ మంత్రులు, ముఖ్య నాయకులూ ఈ చానల్ కార్యాలయాన్ని సందర్శించి సానుభూతి తెలపడం ఏమిటి? హైదరాబాద్‌లో జరిగిన దానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని పెద్దలు స్పందించినట్టే మరి ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల మీడియా మీద జరిగిన దాడులను ఈ కాంగ్రెస్ మంత్రులు ఎందుకు ఖండించలేదు? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అయినా, ప్రతిపక్ష నాయకుడిని అయినా మీడియా పేరుతో వ్యక్తిగతంగా అప్రతిష్ఠపాలు చెయ్యడానికి ఎవరు ప్రయత్నించినా సహించి ఊరుకోడానికి వీల్లేదు. ఇక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 'సెలెక్టివ్ రెస్పాన్స్' తీరు గురించి అంటారా? దానిని బట్టి ఆయనకు, మళ్లీ తెలంగాణ రాజకీయాల్లోకి ఆయనను తీసుకురావడానికి తపన పడుతున్న అభిమాన మీడియాకు ఏం జవాబు చెప్పాలో తెలంగాణ ప్రజలు నిర్ణయించుకుంటారు. మీడియా మీద జరిగిన దాడిని ఖండించాల్సిందే. అదే స్థాయిలో వ్యక్తిత్వ హననానికి పాల్పడే కల్పిత కథనాలను కూడా అందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిందే. అది జరుగుతుందా?

## సాంకేతిక సామర్థ్యంతో చైనా బెదిరింపు

సెల్ ఫోన్లు దగ్గరనుంచి ఔషధాలకు ఉపయోగించే మూలకాల విషయంలోనూ చైనాపైనే భారత్ ఆధారపడుతుండడం గత కొన్ని దశాబ్దాలుగా పరిపాటిగా సాగుతోంది. భారత్ ప్రభుత్వం స్వదేశీ తయారీ, ఆత్మనిర్భర్ అనే నినాదాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక నైపుణ్యం కలిగిన ఇంజినీర్లనే ఆయుధంగా చైనా ఉపయోగించి భారత్‌ను బెదిరిస్తోంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి భారత్ తన ఇంజినీరింగ్ నైపుణ్యాన్ని విస్తృతంగా పెంచుకోవలసిన అవసరం ఏర్పడింది. చైనా ఇటీవల ఐ ఫోన్ తయారీ సంస్థ 'ఫాక్స్‌కాన్' కు చెందిన భారతీయ పరిశ్రమల్లోంచి చైనా ఇంజినీర్లను వెనక్కి తీసుకోవాలని ఆదేశించడం ప్రత్యేకంగా గమనించవలసిన విషయం. ఫాక్స్‌కాన్ సంస్థ చైనా లోను, అంతర్జాతీయంగా ఎన్నో కేంద్రాలను నెలకొల్పి పేరుగడించిన ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ సంస్థ. తమిళనాడు, కర్ణాటక ఫాక్స్‌కాన్ ఫ్యాక్టరీల్లోని సిబ్బందిలో చైనా ఇంజినీర్ల భాగం 1 శాతం కన్నా తక్కువే అయినప్పటికీ, వారెంతో కీలకమైన ఇంజినీరింగ్ పాత్రను నిర్వహిస్తున్నారు. వారిని వెనక్కి తీసుకోవడంలో చైనా అసలు ఉద్దేశం ఈ ఫ్యాక్టరీల్లో ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే. దీంతోపాటు భారత్ పారిశ్రామిక అవసరాలకు ముఖ్యమైన క్లిష్టమైన యంత్రాలను సరఫరా చేయడంలో విపరీత జాప్యం కలిగించాలన్న ఎత్తుగడ కూడా ఉంది. ఇది ఒక విధంగా ఆర్థికపరమైన బెదిరింపు. అంతర్జాతీయ సంస్థల కార్యకలాపాలను అణగదొక్కడానికి, వారి ఉత్పత్తి స్థావరాలను మార్చడానికి చైనా తన తయారీ సామర్థ వ్యూహాలను అమలు చేస్తుంటుంది. అమెరికాతో వాణిజ్య యుద్ధ తీవ్రతను తగ్గించడానికి చైనా ఇటీవల ప్రయత్నించినప్పటికీ, దాంతో సంబంధం లేకుండా చైనా అమెరికా వ్యూహాత్మక ఆర్థిక పోరాటంలో చిక్కుకోవడంతో భారత్ వంటి దేశాలు ఇరుకున పడుతున్నాయి. అమెరికాతో వియత్నాం కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందంలో అమెరికాకు ఎగుమతి అయ్యే వియత్నాం ఉత్పత్తులపై 20 శాతం సుంకం విధించడానికి అమెరికా నిర్ణయించింది. అయితే వియత్నాం మీదుగా అమెరికాకు వెళ్లే చైనా ఉత్పత్తులపై 40 శాతం సుంకం విధిస్తోంది. అంటే చైనా ఉత్పత్తులను నిరోధించడానికే అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. అమెరికా తన వాణిజ్య భాగస్వాముల ద్వారా రాయితీలను భారీగా పొంది తన మార్కెట్‌ను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా, చైనా తన వాణిజ్య భాగస్వాములను తన ఉత్పత్తుల సరఫరా గొలుసులో బంధించడానికి తన తయారీ సామర్థ్యాన్ని వినియోగిస్తోంది. 2001లో ప్రపంచ వాణిజ్య సంస్థలో చైనా సభ్యత్వం పొందిన తరువాత పశ్చిమ దేశాలు, చైనా అవ్యక్త ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. చైనా నూతన ఆవిష్కరణలు, ఉన్నత స్థాయి తయారీపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, తక్కువ విలువ గలిగిన తయారీని మిగతా దేశాలకు వదిలివేసింది. ఈ అవకాశాన్ని చైనా బాగా వినియోగించుకుని భారీ స్థాయిలో తన ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు సరఫరా చేయడం, వివిధ విభాగాల్లో సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకోవడంలో ముందుంటోంది. ఇంతే కాకుండా ప్రపంచం మొత్తం మీద లభించే చైనాలోనే అత్యధిక శాతం అపురూప ఖనిజాలు లభిస్తున్నాయి. వీటిని 90 శాతం వరకు చైనా శుద్ధి చేయగలుగుతోంది. ఇక భారత్ విషయానికి వస్తే చైనా సరఫరా చేసే ఎపిఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌నెస్), ఎలక్ట్రానిక్ పరికరాల భాగాలు, కెమికల్స్, మ్యాగ్నెట్లు, మొదలైనవి ఎంతో బ్రహ్మాండంగా ఉంటున్నాయి. ఈ విధంగా చైనాపై ఆధారపడడాన్ని బాగా తగ్గించుకోవాలంటే ఉత్పత్తి అనుసంధాన రాయితీలు (పిఎల్ఐ) పథకాలను భారత్ ఎంతో ఆశాజనకంగా తీర్చిదిద్దాలి. స్వదేశీ తయారీని, సరఫరాను పటిష్టంగా రూపొందించడానికి చాలా అవసరాలు తీర్చవలసి ఉంటుంది. ఈ మేరకు సాంకేతిక విద్యపై సునిశిత పరిశీలన తప్పనిసరి. భారత్‌లో ఏటా 1.5 మిలియన్ ఇంజినీర్లు తయారవుతున్నారు. వీరిలో 10 శాతం మంది మాత్రమే 2024లో ఉద్యోగాలు పొందగలిగారు. ఇంకా మరికొన్ని అంచనాల ప్రకారం భారత్‌లో ఏటా 6 లక్షల మంది ఐటి ఇంజినీర్లు తయారవుతున్నారు. అయితే పరిశ్రమలకు కావలసింది మెటీరియల్ ఇంజినీర్లు. పరిశ్రమ ఉత్పత్తుల తయారీకి వీరి అవసరం చాలా ఉంది. కానీ వీరి సంఖ్య తగినంతగా లేదు. ఈ ఇంజినీర్ల వాసి, రాశి పెంచుకోవాలంటే ఆయా సాంకేతిక రంగాల్లో ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెట్టడం, ఆ మేరకు పాలనా విధానాలు అమలు చేయడం ఎంతో అవసరం. చైనా నుంచి సాంకేతికంగా నైపుణ్యంలోనూ, కీలక ఉత్పత్తుల సరఫరా లోనూ ఎదురవుతున్న సవాళ్లను, బెదిరింపులను ఎదుర్కోవాలంటే భారత్ ముందు చూపుతో నైపుణ్యంతో కూడిన సాంకేతికతను అభివృద్ధి చేయాలి. నిదానంగా తన సాంకేతిక నైపుణ్యంతో తయారీ రంగాన్ని విస్తరింప చేసుకోవాలి. లేకుంటే కీలకమైన యంత్రాల విడిభాగాల తయారీ, సరఫరాలో చైనా ముందు భారత్ దుర్బలంగా మారుతుంది. అయితే ఇటీవల భారత ప్రభుత్వం రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్, ఉద్యోగాల కల్పనకు ప్రోత్సహించడానికి బడ్జెట్‌లో రూ. 2 లక్షల కోట్ల వరకు వెచ్చించడానికి నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయమైన ఉద్దేశం అని చెప్పవచ్చు. వచ్చే రెండేళ్లలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు కల్పించాలన్నదే ఈ పథకం లక్ష్యం. ఉపాధి అనుసంధాన ప్రోత్సాహక పథకంతోపాటు ప్రైవేట్ రంగ ఆవిష్కరణల కోసం తయారీ రంగం, ఆవిష్కరణలు, ఉద్యోగాల కల్పన, తదితర రంగాలను ప్రోత్సహించడానికే ఈ అద్భుతమైన ప్రణాళిక అని ప్రభుత్వం చెబుతోంది. ఇలాంటివి సత్ఫలితాలు అందిస్తే చైనాకు ప్రత్యామ్నాయంగా భారత్ వర్ధిల్లుతుందని ఆశించవచ్చు.




# ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని అలవర్చు కోవాలి

## - యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయి
## - మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి






**సూర్యాపేట టౌన్, జూలై 05 (సూర్య సేన):** ప్రతిఒక్కరూ క్రీడాస్ఫూర్తిని అల వర్చుకొని, పోటీ తత్వంతో విజయ శిఖరాలు చేరాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలో 15 రోజులుగా జరుగుతున్న జీజేఆర్ క్రికెట్ లీగ్(ఎస్పీపీఎల్) శనివారం ముగింపు వేడుకల్లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలిచినప్పుడు పొంగిపో కుండా ఓడినప్పుడు కుంగిపోకుండా క్రీడా స్ఫూర్తిని అలవర్చు కోవాలన్నారు. ప్రస్తుత రోజుల్లో పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, పిల్లల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి వారికి ఏ క్రీడల్లో ప్రతిభ ఉంటే ఆ క్రీడల్లో తర్ఫీదు ఇప్పించి ప్రోత్సహించాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి అన్ని రకాల క్రీడలను ప్రోత్సహించారని గుర్తు చేశారు. చెడు వ్యసనాల బారిన పడకుండా యువతకు క్రీడలు ఎంతగానో ఉపకరిస్తా యన్నారు. క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి రాష్ట్రానికి, జిల్లాకు, పట్టణానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఓటమి గెలుపునకు పునాది అని ఓడిన వారు నిరాశ పడకుండా గెలు పునకు కృషి చేయాలన్నారు. అనంతరం ప్రథమ బహుమతి పొందిన ఆర్ జేఈ(రాజేశ్ ఎలక్ట్రికల్స్) టీమ్కు రూ.లక్షతో పాటు షీల్డ్, ద్వితీయ బహుమతి పొంది ఎస్ఆర్టీసీ(సీతారామ కన్వెన్షన్)కు రూ. 50వేలతో పాటు షీల్డు, తృతీయ బహుమతి పొందిన సిటీ టాలెంట్ స్కూల్ బాయ్స్కు రూ. 30వేలు, షీల్డు క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైసీచైర్మన్ పుట్ట కిశోర్, డాక్టర్ సుధీర్, నాయకులు కరుణాకర్రెడ్డి, గుర్రం సత్యనారాయణరెడ్డి, తాహేర్ పాషా, ముదిరెడ్డి అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి




**హుజూర్నగర్ ప్రతినిధి, జూలై 05 (సూర్య సేన):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడు లని తక్షణమే రద్దు చేయాలని శ్రమ దోపిడి పాల్పడే పని గంటలు పెంచే ప్రయత్నం తిప్పికొట్టాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కార్మికులకు పిలుపునిచ్చారు. హుజూర్నగర్ రైస్ మిల్ ఇండస్ట్రీ లో రైస్ మిల్ డ్రైవర్లు దిన కూలీలు హమాలీల సమావేశంలో రోషపతి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలని త్రిప్పి కొట్టాలని ఈ మధ్యకాలంలో మోటర్ బైక్ లకి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటం సరైనది కాదు అన్నారు. ప్రతి ఒక్క కార్మికుడు సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు. రాష్ట్రము లో పరిశ్రమ ప్రాంతమైన సిగాచి పరిశ్రమ లో కార్మికుల బలిగొన్న పరిశ్రమల యాజమాన్యంనీ వెంటనే అరెస్ట్ చేయాలని కార్మికుల పరిశ్రమని భద్రతపై చెక్ అప్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు గుండెబోయిన వెంకన్న యాదవ్ కంకణాల రామయ్య దినకూలీల యూనియన్ అధ్యక్షులు స్వరూప సుకన్య దీనమ్మ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన కళాకారులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రివర్యులకు వినతి



**హుజూర్నగర్ ప్రతినిధి, జూలై 05 (సూర్య సేన):** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ అర్హులైన కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు కు వినతి పత్రం అందించారు హుజూర్నగర్ కళాకారులు. రంగస్థలం సంక్షేమ సంఘం హుజూర్నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు గారిని రవీంద్ర భారతి లోని సాంస్కృతిక శాఖ కార్యాలయంలో హుజూర్నగర్ కళాకారులు కలసి కళాకారుల సమస్యల గురించి వివరించి వారికి గుర్తింపు కార్డులు పెన్షన్లు మరియు ప్రదర్శన ఇవ్వడానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని మరియు అవసరమైన వారికి ఇండ్లు ఇళ్ల స్థలాలు కూడా ఇప్పించాలని మెమోరాండంసమర్పించినారుమంత్రిగారు స్పందిస్తూ తప్పనిసరిగా కళాకారుల కోరికలు నెరవేరుస్తానని ముందుగా అర్హులైన వారికి గ్రామాల వారీగా సమీకరణ చేసి నిజమైన అర్హులైన కళాకారులకు పెన్షన్ ఇస్తామని ఆ తదుపరి గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని తదుపరి కళాకారుల సంబంధించిన విషయాలపై నిర్ణయాలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. కళాకారులందరూ ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు దొంతగారు సత్యనారాయణ వెంకటేశ్వర్లు కష్టాల వీరబాబు నమ్మాలి శ్రీనివాస్ బెల్లంకొండ సైదులు బెల్లంకొండ రామ జోగి బత్తిని మల్లయ్య కే భద్రాచలం ఎం శీను రెక్కల రామిరెడ్డి మరియు లాజర్ ఇట్ట మల్ల వినోద్ కళాకారులుప పాల్గొన్నారు.

# ముగిసిన వారాహి నవరాత్రోత్సవాలు





**సూర్యాపేట(రూరల్), జూలై 05 (సూర్య సేన):** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన వారాహి నవరాత్రోత్సవాలు శుక్రవారం రాత్రితో ముగిసినట్లు దేవాలయ అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ తెలిపారు. జూన్ 26 నుంచి ఈ నెల 4 వరకు ప్రతి రోజు అమ్మవారికి అభిషేకం, మహిళా భక్తులచే కుంకుమ పూజలు నిర్వహించామన్నారు.

శుక్రవారం సాయంత్రం వారహి హెూమం నిర్వహించిన అనంతరం పూర్ణాహుతి, ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించామన్నారు. హైద్రాబాద్, విజయవాడ, ఖమ్మం, వైరా, మిర్యాలగూడ, నల్లగొండతో పాటు దూర ప్రాంతాల నుంచి ఉత్సవాలకు భక్తులు హాజరైనట్లు తెలిపారు. నవరాత్రోత్సవాల నిర్వాహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## - గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మారుతి విద్యానికేతన్ హై స్కూల్లో విద్యార్థులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన
## - ప్లాస్టిక్ కవర్లు వద్దు.. బట్ట సంచులు ముద్దు... పకృతిని కాపాడుకుందాం



**సూర్యాపేట, జూలై 5 (సూర్య సేన):** గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శనివారం మారుతి విద్యానికేతన్ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల వల్ల జరిగే అనర్థాలపై అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ ఇంటి నుండి సెల్ ఫోన్ తో పాటు చేతి సంచిని తీసుకెళ్లడం మర్చి పోవద్దు అన్నారు భవిష్యత్ తరాలు సురక్షితంగా జీవించాలంటే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా ప్రతి ఒక్కరూ తిరస్కరించాలన్నారు. గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సలహాదారుడు జె. శశిధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతిని గౌరవిస్తూ గాలి, నీరు ఆహారాన్ని కలుషితం కాకుండా కాపుడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం





విద్యార్థిని విద్యార్థులు అందరికీ చేతి సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, కోశాధికారి ఉప్పల శ్రవణ్, కార్యవర్గ సభ్యులు మీలా మహాదేవ్, కక్కిరేణి చంద్రశేఖర్, బహు రోజు ఉపేంద్ర చారి, పాలవెల్లి రమేష్, పీవీ లక్ష్మీనారాయణ, తోట సత్యనారాయణ, వనమాల వెంకటేశ్వర్లు, సోమా సురేష్, కొక్కుల సంపత్, గూడూరు నాగేశ్వరరావు, సోమ హేమ మాలిని, అనంతుల సువర్ణ లక్ష్మీ, ముప్పారపు విజయలక్ష్మీ డా. అలేఖ్య,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాకాలంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి

## : కమిషనర్ హన్మంత రెడ్డి






**సూర్యాపేట టౌన్, జూలై 05 (సూర్య సేన):** వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంత రెడ్డి ప్రజలకు ముఖ్య సూచనలు చేశారు. శనివారం స్థానిక 31వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షకాలంలో నిలిచిన నీటితో దోమల సంఖ్య పెరిగి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వేగంగా విస్తరించే అవకాశం ఉందని తెలిపారు. ఇంటి చుట్టు పక్కల నీరు నిలిచేలా ఉంచకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీలకు నిరంతరంగా వాహికలు ఇచ్చేలా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. తాగునీటి భద్రత కూడా అత్యంత కీలకమని, ప్రతి ఇంట్లో వాడే నీటిని తగినట్లు కాచి వాడాలని, ట్యాంకులు, కుళాయి నీరు పరిశుభ్రతను నియమితంగా పరీక్షించాలని సూచించారు. అంతేకాక, వ్యాపార, వాణిజ్య సముదాయాలు తమ వద్ద నిక్షేపిస్తున్న చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని తెలిపారు. వీధుల్లో సంచరించే కుక్కలు, పందుల వంటి జంతువులు అనారోగ్యానికి కారణం కావచ్చుని, వాటిపై కంట్రోల్ చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా శిథిల భవనాల్లో నివసించే వారు వర్షాకాలం ముందు అక్కడి నుండి వెళ్లాలని, ప్రమాదాలను నివారించుకోవాలని సూచించారు. పౌరులు, విద్యార్థులు పరిశుభ్రతను ఒక జీవన శైలిగా తీసుకుని అనుసరించాలి అని, అందులో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని కమిషనర్ హనుమంత్రెడ్డి తెలిపారు. వ్యాధులు రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడమే మంచిదని, అందుకు మున్సిపల్ శాఖ పౌరులతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# దేశవ్యాప్తి సమ్మెను జయప్రదం చేయండి

గరిడేపల్లి ప్రతినిధి, జూలై 05 (సూర్య సేన): కేంద్రంలో అధికారంలో వున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల తొమ్మిదో తారీఖున దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి సార్వత్రిక సమ్మెను, గరిడేపల్లి మండలంలో కూడా విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, షేక్ యాకుబ్ లు కార్మికులను, రైతులను అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈరోజు గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవన్లో మండల టిడిపి అధ్యక్షుడు కీసర నాగయ్య అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతతత్వ ఏజెండా ను అమలు చేస్తూ,దేశ సంపదను లూటి చేస్తూ,పెట్టుబడిదారులకు లాభం జరిగే విధంగా పరిపాలన చేస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా, పార్లమెంట్లో తమకున్న బలంతో ఆ చట్టాలను రద్దు చేస్తూ, కార్మికులను వీధినపడేలా చేస్తున్నారని, అలాగే రైతాంగం వ్యవసాయం చేయడానికి పెట్టుబడులు పెరిగిపోతున్నాయని, కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎరువుల ధరలను పెంచుతూ,దానికి అనుగుణంగా ధాన్యం ధరలను పెంచక పోవటం వలన రైతులకు గిట్టుబాటు ధర రాక, పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని,వీటన్నిటికీ



నిరసనగా కార్మికుల, కర్షకుల, హక్కులను కాపాడాలని కోరుతూ, ఈ నెల 9న దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకులు సమ్మె చేస్తున్నారని,దానిలో మనందరం భాగస్వాములము అయి సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య సిపిఎం మండల కమిటీ సభ్యులు దోసపాటి బిక్షం, బోల్లేపల్లి శ్రీనివాస్,మండల ఏఐటియూసీ అధ్యక్షులు బెజ్జం రమేష్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పంగ సైదులు, మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, ప్రతాని సైదులు,తదితరులు పాల్గొన్నారు

# సచివాలయంలో స్వచ్ఛదనం పచ్చదనంపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్

- హాజరైన ముఖ్య కార్యదర్శి శ్రీధర్, డైరెక్టర్ సృజన, ఈఎంసి కృపాకర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు, డిపిఓ లు, డిఆర్డిఓ లు, సీఈఓ లు

- స్వచ్ఛదనం పచ్చదనం కార్యాచరణ పై మంత్రి దిశానిర్దేశం చేసిన మంత్రి సీతక్క






సూర్యాపేట కలెక్టరేట్, జూలై 05 (సూర్య సేన): వర్షాకాలం ప్రారంభమైంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. గత ఏడాది మనము ఆరు కోట్ల 90 లక్షల మొక్కలు నాటినట్టు మీరు నివేదించారు.

నాటిన మొక్కల్లో ఎన్ని బతికాయో క్షేత్రస్థాయిలో పరిశీలించండి, ఈసారి గత ఏడాది లక్ష్యానికి మించి ఏడు కోట్ల మొక్కలను నాటాలని నిర్ణయించుకున్నాము, నర్సరీలో దాదాపు తొమ్మిది కోట్ల మొక్కల వరకు సిద్ధం చేశామని తెలిపారు. వ్యవసాయానికి అనుబంధంగా మొక్కలు నాటి చెట్లు పెంచే కార్యక్రమానికి ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. తాటి, ఈత, పండ్ల మొక్కలను నాటాలి, చెట్లను ప్రజలకు ఆదాయంగా మారిస్తే వాళ్లే వాటిని సాదుకుంటారని అన్నారు. గ్రామస్థాయిలో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలి ,దోమలు, అంటు రోగాలు రాకుండా నీటి నిలువ నివారణకు డ్రైడేను నిర్వహించాలి.

ఫాగింగు, బ్లీచింగ్ నిత్యం జరగాలి, డ్రింకింగ్ వాటర్ ట్యాంకులను ప్రతి పది రోజులకు ఒక సారి శుభ్రం చేయాలి. స్వచ్ఛదనం పచ్చదనం నివేదికను రోజువారీగా నివేదించాలని పేర్కొన్నారు.

మొక్కలు నాటేందుకు గుంతలను సిద్ధం చేయాలి, ఇప్పటివరకు 50 శాతం గుంతలనే పూర్తి చేశారు. యుద్ధ ప్రాతిపదికన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలి. స్వచ్ఛతనంపై పచ్చదనం పై అధికార్లు గ్రామాల్లో పర్యటించాలి.ప్రజలకు అందు బాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ పి రాంబాబు, డిఆర్డీఓ వివి అప్పారావు, డిపిఓ యాదగిరి,అదికారులు పాల్గొన్నారు.

# యూరియా విక్రయాలను ఆపేస్తామని ప్రకటించిన డీలర్ల లైసెన్స్ లను తక్షణమే రద్దు చేయాలి



సూర్యాపేట / కోదాడ, జూలై 05 (సూర్య సేన): యూరియా విక్రయాలు లాభసాటిగా లేవన్న సాకుతో అమ్మకాలను నిలిపి వేస్తామని ప్రకటించిన డీలర్ల లైసెన్స్ లను తక్షణమే రద్దు చేయాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోదాడ, మునగాల మండలాల పరిధిలో ఉన్న ఎరువుల దుకాణాల్లో ఈ నెల 14వ తేదీ తరువాత యూరియా అమ్మకాలను నిలిపివేయాలని తీర్మానించినట్లు ఫర్టిలైజర్స్ అసోసియేషన్ పేరిట అన్ని దినపత్రికల్లో వార్త వచ్చినట్లు తెలిపారు. యూరియా అమ్మితే నష్టం వస్తున్నందున ఈ నిర్ణయం తీసుకొన్నట్లు అసోసియేషన్ ప్రకటించిందని చెప్పారు. డీలర్లు తమకు ఉన్న సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాల్సింది పోయి ఏకపక్షంగా యూరియా అమ్మకాలనే నిలిపేస్తామని ప్రకటించడం ప్రభుత్వాన్ని, రైతాంగాన్ని బ్లాక్ మెయిల్ చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఓపక్క సరిపోను యూరియా నిల్వలు లేవని వ్యవసాయశాఖమంత్రి, మరోపక్క యూరియా అమ్మేది లేదని డీలర్లు ప్రకటించడం చూస్తుంటే వీరికి రైతాంగం అంటే ఎంత చులకన భావం ఉన్నదో ఇట్టే అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. కుక్క కాటుకి చెప్పు దెబ్బలా ఈనెల 14 తరువాత యూరియా స్టాక్ పెట్టని, విక్రయించని వ్యాపారుల డీలర్ షిప్ లను తక్షణమే రద్దు చేసి, రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

# జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం

- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు

- దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య




హైదరాబాద్ / వరంగల్, జూలై 05 (సూర్య సేన): జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని,ఈ వైఖరిని జర్నలిస్టులు ప్రతిఘటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరవుస్తున్నా..

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం వరంగల్ లోని కెమిస్ట్రీ భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా తృతీయ మహాసభ విజయవంతంగా జరిగింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేస్తామని, ప్రజల మద్దతు కోరతామని ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల**

జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని ఆ యూనియన్ లు తమ జేబు సంస్థగా మార్చుకున్నాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందని, ఏం మేలు చేశారని పాలకులు, జర్నలిస్టు సంఘాలు సంబరాలు జరుపుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలన్న నిబంధనను పాలకులు తుంగలో తొక్కి దొడ్డిదారిన పైరవీలకు ప్రాధాన్యమిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.

ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని గుర్తించి జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, వల్లాల జగన్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు. విలేకరులు పాలకుల ముందు తలవంచకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని అన్నారు. జర్నలిస్టులు పాలకులకు ఊడిగం చేయాల్సిన అవసరం లేదని, ప్రజల పక్షాన నిలిచి ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని, సభ్యులందరు సమిష్టిగా ఉండాలని అన్నారు. సీనియర్ జర్నలిస్టు, ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్, ఫెడరేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

పొలుమారి గోపాల్, చుంచు అయిలయ్య, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, జనగామ జిల్లా అధ్యక్షుడు నీల నరేష్ బాబు, సీనియర్ జర్నలిస్టు సానిక్ తదితరులతో పాటు వివిధ పత్రికలు,చానళ్ళకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ నూతన కార్యవర్గం ఎన్నిక..**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా తృతీయ మహాసభలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా జక్కుల విజయ్ కుమార్ (మెట్రో ఈవినింగ్), జిల్లా కార్యదర్శిగా బొట్ల స్వామిదాసు (నవభారత్), కోశాధికారిగా భానోత్ సురేష్ (మెట్రో), ఉపాధ్యక్షులుగా వెల్ది రాజేందర్ (ప్రజాదర్బార్), కుర్మిల్ల దుర్గారావు (మనం), సహాయ కార్యదర్శులుగా బావుండ్లపల్లి కిరణ్ (నవతెలంగాణ), ఆకోజు సాంబయ్య (ఆర్టిఐ నీఘా), బాదం సురేష్ (వాయిస్ ఆఫ్ వార్డ్), జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామిదాసు (మెట్రో), సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాలడుగు సురేందర్ (అక్షిత), అడువ నర్సింగరావు (సూర్య), జాతీయ కౌన్సిల్ సభ్యులుగా బుడిగి మల్లేశం (మనం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.






## సూర్య సేన తెలుగు దినపత్రిక ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, భక్తులకు తొలి ఏకాదశి విశిష్టత ఈ ఆదివారం ప్రత్యేక కథనం.....

# తొలి ఏకాదశి | విశిష్టత | వ్రత విధానం

**నమస్కారం! మన తెలుగు పండుగలలో, ఆధ్యాత్మికతకు, సంప్రదాయాలకు పెద్దపీట వేసే పండుగలలో తొలి ఏకాదశికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఆషాఢ శుక్ల పక్షంలో వచ్చే ఈ ఏకాదశి, కేవలం ఒక తిథి మాత్రమే కాదు, ఇది భక్తికి, ఉపవాసానికి, ఆత్మశుద్ధికి ప్రతీక. మరి ఈ పవిత్రమైన తొలి ఏకాదశి విశిష్టత ఏంటి? దీన్ని ఎలా ఆచరించాలి? దీని వల్ల కలిగే లాభాలేంటి?**

**తెలుసుకుందాం రండి!.**

**తొలి ఏకాదశి అంటే ఏమిటి? దాని ఆధ్యాత్మిక ప్రాముఖ్యత**

తొలి ఏకాదశిని శయన ఏకాదశి లేదా దేవశయని ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఈ రోజు నుంచే శ్రీ మహావిష్ణువు క్షీరసాగరంలో యోగనిద్రలోకి వెళ్తాడని పురాణాలు చెబుతున్నాయి. అంటే, నాలుగు నెలల పాటు (చాతుర్మాస్యం) విష్ణువు నిద్రపోతాడని అర్థం.

ఈ చాతుర్మాస్య కాలం భక్తులకు అత్యంత పవిత్రమైనది. ఈ నాలుగు నెలలు వివాహాలు, ఉపనయనాలు వంటి శుభకార్యాలు నిర్వహించరు. బ్రహ్మచర్యం, తపస్సు, దానధర్మాలు, వ్రతాలు ఆచరించడానికి ఇది సరైన సమయం.

తొలి ఏకాదశి రోజున విష్ణుమూర్తి యోగనిద్రలోకి వెళ్లడంతో, ఈ భూమిపై సృష్టి, స్థితి, లయ కారకత్వం పరమశివుడికి, ఇతర దేవతలకు అప్పగించబడినట్లు చెబుతారు. అందుకే, ఈ రోజు ఉపవాసం ఉండటం ద్వారా శ్రీ మహావిష్ణువు అనుగ్రహం పొందవచ్చని, పాపాలు తొలగిపోతాయని, సకల శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**తొలి ఏకాదశి 2025**

మన పండుగలలో ఎంతో ప్రత్యేకమైన తొలి ఏకాదశి పండుగను 2025 సంవత్సరంలో జూలై 6, ఆదివారం నాడు జరుపుకోనున్నారు. ఈ రోజు నుంచే శ్రీ మహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్తాడని, నాలుగు నెలల చాతుర్మాస్య వ్రత దీక్షలు ప్రారంభమవుతాయని హిందూ ధర్మం చెబుతోంది.

**పూజా సమయాలు (జూలై 6, ఆదివారం)**

బ్రహ్మ ముహూర్తం: ఉదయం 04:08 నుండి 04:49 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:54 వరకు
విజయ ముహూర్తం: మధ్యాహ్నం 02:45 నుండి 03:40 వరకు
సంధ్యా ముహూర్తం: సాయంత్రం 07:21 నుండి 07:42 వరకు
అమృత కాలం: మధ్యాహ్నం 12:51 నుండి 02:38 వరకు
త్రిపుష్కర యోగం: రాత్రి 09:14 నుండి 10:42 వరకు (ఏకాదశి తిథి ముగిసిన తర్వాత ప్రారంభమవుతుంది, ఇది కూడా శుభప్రదంగా భావిస్తారు)
రవి యోగం: ఉదయం 05:56 నుండి రాత్రి 10:42 వరకు
ఉపవాసం విరమించే సమయం (ద్వాదశి రోజు)
తొలి ఏకాదశి : 2025 జూలై 7, సోమవారం ఉదయం 05:29 నుండి 08:16 వరకు.
ద్వాదశి తిథి ముగింపు: 2025 జూలై 7, సోమవారం రాత్రి 11:10 గంటలకు.

ముఖ్య గమనిక: ఏకాదశి ఉపవాసాన్ని ఎప్పుడూ ద్వాదశి తిథిలో, శుభ ముహూర్తంలో మాత్రమే విరమించాలి. ఉదయం సమయంలో ఉపవాసం విరమించడం అత్యంత శ్రేష్ఠం.

**తొలి ఏకాదశి వ్రత విధానం: ఇలా ఆచరిస్తే పుణ్యఫలం**

తొలి ఏకాదశి వ్రతం ఆచరించడం వల్ల ఎన్నో పుణ్యఫలాలు లభిస్తాయి. ఈ వ్రతాన్ని ఎలా ఆచరించాలో వివరంగా తెలుసుకుందాం:

ముందస్తు సన్నాహాలు: ఏకాదశికి ముందు రోజే (దశమి రోజు) ఇంటిని శుభ్రం చేసుకోవాలి. సాత్విక ఆహారం తీసుకోవాలి. మానసికంగా వ్రతానికి సిద్ధం కావాలి.

ఏకాదశి రోజు ఉదయం: తెల్లవారుఝామునే నిద్రలేచి స్నానం చేయాలి. శుభ్రమైన వస్త్రాలు ధరించాలి. ఇంట్లో పూజా మందిరాన్ని శుభ్రం చేసి, దీపారాధన చేయాలి.

పూజా విధానం:

విష్ణువు ప్రతిష్టాపన: శ్రీ మహావిష్ణువు లేదా కృష్ణుడి ప్రతిమను లేదా పటాన్ని పూజా మందిరంలో ప్రతిష్టించాలి. పద్మాసనం వేసి, దర్భలు పరిచి కూర్చోవాలి.

ఆవాహన: "ఓం నమో భగవతే వాసుదేవాయ" అనే మంత్రాన్ని జపిస్తూ విష్ణుమూర్తిని ఆవాహన చేయాలి.



| వివరాలు | తేదీ & సమయం |
|---|---|
| ఏకాదశి తిథి ప్రారంభం | 2025 జూలై 5, శనివారం సాయంత్రం 06:58 గంటలకు |
| ఏకాదశి తిథి ముగింపు | 2025 జూలై 6, ఆదివారం రాత్రి 09:14 గంటలకు |
| వ్రత దీక్ష | 2025 జూలై 6, ఆదివారం (సూర్యోదయం ప్రకారం ఏకాదశి తిథి ఉన్నందున ఈ రోజే వ్రతాన్ని ఆచరిస్తారు) |

అలంకరణ: విష్ణువును పసుపు, కుంకుమ, గంధం, తులసి దళాలతో అలంకరించాలి. తులసి దళాలు విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనవి, కాబట్టి వాటిని తప్పకుండా సమర్పించాలి.

నైవేద్యం: పండ్లు, బెల్లం, శనగలు, పానకం, వడపప్పు వంటివి నైవేద్యంగా సమర్పించాలి.

మంత్ర జపం: విష్ణు సహస్రనామం, నారాయణ మంత్రాలు లేదా ఇష్టమైన విష్ణు స్తోత్రాలను పఠించడం మంచిది. రోజంతా భగవన్నామ స్మరణతో గడపాలి.

ఆరతి: పూజ చివరలో దీపారాధన చేసి, హారతి ఇవ్వాలి.

**ఉపవాసం:**

ఈ రోజున పూర్తి ఉపవాసం ఉండటం శ్రేష్ఠం. కొందరు నిర్జల ఉపవాసం (నీరు కూడా తాగకుండా) ఉంటారు.

శారీరక పరిస్థితిని బట్టి పాలు, పండ్లు, జ్యూస్‌లు, డ్రై ఫ్రూట్స్ వంటివి తీసుకోవచ్చు.

వరి అన్నం, పప్పు దినుసులు, ఉప్పు, కారంగా ఉండే ఆహార పదార్థాలను పూర్తిగా మానేయాలి.

మానసికంగా ప్రశాంతంగా, సాత్వికంగా ఉండాలి.

**ద్వాదశి (ఉపవాసం విరమించడం):**

ఏకాదశి మరుసటి రోజు, అంటే ద్వాదశి తిథి రోజున సూర్యోదయం తర్వాత ఉపవాసాన్ని విరమించాలి.

ముందుగా తీర్థం తీసుకుని, ఆ తర్వాత పప్పు, బెల్లం లేదా ఏదైనా సాత్విక ఆహారంతో వ్రతాన్ని విరమించాలి.

నిరాహారంగా వ్రతం ఉన్నవారు ముందుగా నిమ్మరసం, కొబ్బరినీరు వంటివి తీసుకోవచ్చు.

ద్వాదశి రోజున బ్రాహ్మణులకు లేదా పేదలకు అన్నదానం చేయడం, దానధర్మాలు చేయడం శుభకరం.

**తొలి ఏకాదశి వ్రతం వల్ల కలిగే లాభాలు**

తొలి ఏకాదశి వ్రతం ఆచరించడం వల్ల కేవలం ఆధ్యాత్మిక లాభాలే కాదు, శారీరక, మానసిక ప్రయోజనాలు కూడా ఉన్నాయి:

పాపక్షయం: తెలియక చేసిన పాపాలు తొలగిపోతాయని నమ్మకం.

పుణ్యఫలం: అంతులేని పుణ్యాన్ని సంపాదించుకోవచ్చని చెబుతారు.

కోరికల సిద్ధి: భక్తిశ్రద్ధలతో వ్రతం ఆచరించిన వారికి కోరికలు నెరవేరుతాయని విశ్వాసం.

ఆరోగ్యం, ఐశ్వర్యం: ఉపవాసం శరీరానికి విశ్రాంతినిస్తుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. తద్వారా ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతాయని నమ్ముతారు.

మానసిక ప్రశాంతత: భగవన్నామ స్మరణ, ధ్యానం వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది.

**ముగింపు**

తొలి ఏకాదశి కేవలం ఒక ఉపవాస దినం కాదు, ఇది మనల్ని మనం ఆత్మపరిశీలన చేసుకోవడానికి, భగవంతుడికి మరింత చేరువ కావడానికి లభించిన ఒక గొప్ప అవకాశం. ఈ పవిత్రమైన రోజున శ్రీ మహావిష్ణువును స్మరించుకుంటూ, మనసును భగవంతుడిపై లగ్నం చేసి, వ్రతం ఆచరిద్దాం. ఆ పరమాత్మ అనుగ్రహంతో సకల శుభాలు పొందుదాం. అందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు!






ఆషాఢ మాసంలో వచ్చే శుద్ధ ఏకాదశికి అత్యంత విశిష్టత ఉంది.. ఏడాది ప్రారంభానికి సూచికగా తొలి ఏకాదశిని అభివర్ణించేవారని పురాణాలు చెబుతున్నా యి. శ్రీమహావిష్ణువు ఏకాదశి నుంచి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు యోగ నిద్రలో ఉండడంతో తొలి ఏకాదశిని శైన ఏకాదశి అని కూడా అంటారు.. ఈ ఏకాదశి శ్రీ మహావిష్ణువుకు ఎంతో ప్రీతిపాత్రమైంది.. 24 ఏకాదశుల్లో ఉపవాసం చేయలేకపోయిన.. ఒక్క ఈ తొలి ఏకాదశి రోజు దీక్ష చేస్తే కోటి పు ణ్యాలకు సాటి అని పండితులు చెబుతున్నారు. ఈ రోజున స్వామిని దర్శించుకుంటే సకల పాపాలు తొలుగుతాయన్నది నమ్మకం..

ఏడాదికి 24 ఏకాదశిలు ఉంటా యి. ఇందులో మొట్టమొదటిదైన ఏకాదశిని తొలి ఏకాదశిగా, శయన ఏకాదశిగా పిలుస్తారు. విష్ణుమూర్తికి అంకి తం చేసే ఏకాదశి అంటారు. ఈ ఏకాదశి మంగళవారం రోజు రాత్రి 8:34 గంటలకు ప్రారంభమై బుధవారం రోజు రాత్రి 9:03గంటలకు ముగుస్తుంది. కనుక ఈ రోజు భక్తులు ఉపవాస దీక్ష చేస్తారు. పురాణాల ప్రకారం.. ఈ రోజు నుంచి విష్ణుమూర్తి పాలకడలిలో విశ్రాంతి తీసుకుంటాడు. నాలుగు నెలల పాటు నిద్రావస్థలో ఉంటాడు.

స్థితికారకుడైన విష్ణువు నిద్రను యోగనిద్రగా పేర్కొంటారు. పలువురు ఛాతుర్మాస దీక్షలు ప్రారంభిస్తారు. ఇందులో శ్రావణం, భాద్రపదం, అశ్వినీ, కార్తీక మాసాలుంటాయి. దేవుళ్లు క్షీణించిన శక్తిని ధ్యానం, యోగనిద్ర ద్వారా పునరావాసం చేసుకొంటారు. ఇలా శయన ఏకాదశి రోజున నిద్రించి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశి రోజు యోగనిద్ర నుంచి విష్ణుమూర్తి మేల్కొంటారు. అప్పుడు విష్ణుమూర్తి దర్శనం చేసుకుంటే పుణ్య ఫలితాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. దీంతో ఈ నాలుగు మాసాలపాటు శివుడి చేతిలో పాలన నిర్వహణ ఉంటుంది. ఈ రోజు ఉపవాస దీక్షకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. బ్రహ్మదేవుని వెనుక భాగం నుంచి రెండు చెమట బిందువులు భూమి మీద పడి అవి అన్నవృద్ధులు అనే రాక్షసులుగా జన్మిస్తారు. ఈ రాక్షసులు బ్రహ్మవద్దకు వెళ్లి నివాసానికి వరం కోరుకుంటే ఏకాదశి రోజు అన్నాదులు భుజిస్తే అందులో కొలువై ఉండాలని వరం ఇస్తారు. దీంతో ఈ రోజు భోజనం చేస్తే శరీరంలో క్రిములు జన్మిస్తాయని ఆ పురాణగాథ. అందుకే ఈ రోజు అన్నం తినవద్దని భక్తుల నమ్మకం. ఈరోజు యక్షుడికి చెప్పిన ఏకాదశి కథను వింటే మంచి జరుగుతుంది. విష్ణువు సృష్టికి పోషణ కారకుడు. ఈ ఏకాదశితోనే అన్ని పండుగలు ప్రారంభమవుతాయి. ఈ ఏకాదశి తర్వాతే నోములు, వ్రతాలు వస్తాయి. ఇందులో ప్రధానమైది శ్రావణమాసం. అందుకు ఈ ఏకాదశి ఉపవాస దీక్ష చేసి గోవుకు పిండి ముద్దలు, గ్రాసం పెట్టి పూజిస్తే విష్ణులోక ప్రాప్తి కలుగుతుంది. బెల్లం పానకం, పిండి పదార్థాలు, తీపి పదార్థాలు విష్ణువుకు ప్రసాదంగా పెట్టడం జరుగుతుంది. ఛాతుర్మాస దీక్షలు చేసే భక్తులకు విష్ణు అనుగ్రహం కలుగుతుంది. ఓం నమో నారాయణాయ నమః అనే అష్టాక్షరి మంత్రం, నిరంతరం హరిహరిహరి అని పూజిస్తే మేలు జరుగుతుంది. ఉసిరి చెట్టుకు సైతం ప్రత్యేకంగా పూజలు చేస్తారు. ఉపవాస దీక్షలో భాగంగా విష్ణు నామస్మరణతో చేస్తూ బ్రాహ్మణులకు అన్నదానంతో ఉపవాసం విరమించాల్సి ఉంటుంది. విష్ణువుకు ఇష్టమైన తులసిని పూజించాల్సి ఉంటుంది. ఏకాదశి వ్రతం విరమించేందుకు తులసీ దళం నోట్లో వేసుకుంటే సరిపోతుంది. ఇక విష్ణువు ఉసిరి చెట్టుపై నివసిస్తాడని భావిస్తారు. అందుకు ఉసిరి కాయలను పూజించడం వల్ల కూడా పిల్లలకు శుభం కలుగుతుంది, ఆరోగ్యం, సంతోషం కలుగుతాయని భక్తుల నమ్మకం. ఏకాదశి ఉపవాసం రోజు మాత్రం అన్నం తినడం నిషేధం. ఈరోజు అన్నం తింటే సరీసృపాల రూపంలో జన్మిస్తారని పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ వ్రతం విరమించే ద్వాదశి రోజున తప్పనిసరిగా అన్నం తినాలి. ఇక ఏకాదశి వ్రతంలో ముల్లంగి, బెండకాయ, ఆకుకూరలు, కాయధాన్యాలు, వెల్లుల్లి, ఉల్లిపాయల్లాంటివి వినియోగించరాదు. ఏకాదశి రోజు స్త్రీలను, పెద్దలను అవమానించవద్దు. బ్రహ్మచర్యం పాటించాలి. తులసి మొక్కలను తెంపకూడదు. ఇతరులపై చెడు ఆలోచనలు చేయరాదు.

**ముస్తాబైన ఆలయాలు..**

తొలి ఏకాదశికి వైష్ణవ ఆలయాలన్నీ సుందరంగా ముస్తాబయ్యాయి. ఏకాదశిని పురస్కరించుకొని బుధవారం వైష్ణవాలయాల్లో పూజలు చేయనున్నారు. తెలవారుజాము నుంచే అభిషేకాలు, అర్చనలు ఆయా ఆలయాల్లో అర్చకులు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆరుగంటలకు నిర్మాల్య విసర్జన, ఫలపంచామృతాభిషేకాలు, తులసి, పుష్పార్చనలు వంటి కార్యక్రమా లు నిర్వహి స్తారు.

## ఆసక్తికరంగా ఆర్కె సాగర్ 'ది 100' ట్రైలర్..



పలు సీరియల్స్‌లో నటించి తెలుగు రాష్ట్రాల్లో మంచి ఫ్యాన్ బేస్‌ని సంపాదించుకున్న నటుడు ఆర్‌కె సాగర్. ఇప్పుడు వెండితెరపై సాగర్ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది 100'. నగర శివార్లలో సామూహిక హత్యలు జరగడం.. పోలీసులు ఆ హత్యల వెనక ఉన్నది ఎవరూ అనే విషయాన్ని దర్యాప్తు చేయడం అనే కథ ఆధారంగా ఈ సినిమా రూపొందింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. 'లైఫ్‌లో జరిగిపోయిందాన్ని మార్చలేము.. కానీ, జరగబోయే దాన్ని కచ్చితంగా ఆపొచ్చు' అంటూ వచ్చే డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభం అవుతుంది. ట్రైలర్‌లోని డైలాగ్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాపై అంచనాలు పెంచాయి. ఇక ఈ సినిమాలో మిషా నారంగ్ హీరోయిన్‌గా నటించగా.. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించారు. రాఘవ్ ఓంకార్ శశిధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. రమేశ్ కరుటూరి, వెంకీ పూషడపు, జె.తారక్ రామ్ సంయుక్తంగా నిర్మించారు. జూలై 11వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అనుష్క ఫ్యాన్స్‌కి మరోసారి నిరాశ.. 'ఘాటి' విడుదల వాయిదా..

టాలీవుడ్ స్వీటి అనుష్క శెట్టిని వెండితెరపై చూసి దాదాపు రెండేళ్లు అయింది. 2023లో వచ్చిన 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' అనే సినిమాతో ఆమె చివరిసారిగా ఫ్యాన్స్‌ను పలకరించారు. ఆమె ప్రస్తుతం నటిస్తున్న యాక్షన్ క్రైమ్ ఎంటర్‌టైనర్ 'ఘాటి'. క్రిష్ జాగర్లమూడి ఈ సినిమాకు దర్శకుడు. అయితే ఈ సినిమా జూలై 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. మరో వారం రోజుల్లో చిత్రం రిలీజ్ అవుతుంది అనగా.. చిత్ర యూనిట్ అభిమానులకు షాక్ ఇచ్చింది. సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. "సినిమా అనేది ఒక జీవనది.. అది ప్రవహిస్తుంటుంది. 'ఘాటి' కేవలం సినిమా మాత్రమే కాదు. ఒక ప్రతిధ్వని.. ఒక అడవి గాలి. మట్టి నుంచి పట్టిన కథ ఇది. ప్రతి ఫ్రేమ్, ప్రతి క్షణం మీకు అద్భుతంగా చూపించాలనే ఉద్దేశ్యంతో సినిమాను తీర్చిదిద్దుతున్నాం. ఈ ఎదురుచూపు విలువైనది. ఎప్పటికీ గుర్తుండిపోయే మధురమైన అనుభూతిని ఇస్తుంది. ఈ ప్రయాణంలో మాపై మీరు చూపించిన ప్రేమకు ధన్యవాదాలు. మళ్లీ త్వరలోనే కలుస్తాం" అని ఘాటి టీమ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. యువి క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ సినిమాలో విక్రమ్ ప్రభు, రమ్యకృష్ణ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, పాట ప్రేక్షకులను అలరించాయి. విఎఫ్‌ఎక్స్ కారణంగా సినిమా విడుదల వాయిదా పడినట్లు తెలుస్తోంది. త్వరలోనే చిత్ర యూనిట్ సినిమా విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.



# చాప కింద నీరులా వార్ 2 స్ట్రాటజీలు

దేశంలో ఉన్న ఐమాక్స్ స్క్రీన్లను అధిక శాతం లాక్ చేసుకోవడం దగ్గరి నుంచి కూలీకి చెక్ పెట్టే స్ట్రాటజీ మొదలుపెట్టిన వార్ 2 ఇప్పుడు స్క్రీన్ కౌంట్ పరంగా కూడా భారీ కాంపిటీషన్ ఇచ్చేలా ఉంది. సుమారుగా 9000 స్క్రీన్లను వార్ 2 కోసం సిద్ధం చేసే పనిలో యష్ రాజ్ ఫిలింస్ ఉన్నట్టు ట్రేడ్ టాక్. బజ్ విషయంలో రజనీకాంత్ సినిమానే ముందంజలో ఉన్నప్పటికీ బలమైన డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ ఉన్న యష్ సంస్థ చాలా తెలివిగా రాష్ట్రాల వారీగా బలమైన పంపిణీదారులు ఎంచుకుని దానికి తగ్గ గ్రౌండ్ ని సిద్ధం చేస్తోంది. ఒకవేళ ఇది కనక నిజమైతే 2.0, పుష్ప 2 కన్నా అతి పెద్ద రిలీజ్ వార్ 2కే దక్కుబోతోంది. ఒక్క తమిళనాడు, కేరళలో కూలికి సానుకూలాంశాలు ఉన్నాయి. సన్ పిక్చర్స్ కొంత నిర్లక్ష్యంగా ఉండటం వల్ల స్క్రీన్లు మెల్లగా



చేజారిపోతున్నాయని రజనీకాంత్ ఫ్యాన్స్ వాపోతున్నారు. ఆగస్ట్ 14 ఎంతో దూరంలో లేదు. ఇంకో నలభై రోజుల్లో వచ్చేస్తుంది. బిగ్గెస్ట్ క్లాష్ అఫ్ ఇండియన్ సినిమాల్లో ఒకటిగా చెప్పబడుతున్న కూలి వర్సెస్ వార్ 2 మీద బయ్యర్లు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఈ రెండు సినిమాలు కలిపి ఎంత లేదన్నా వెయ్యి కోట్లకు పైగా థియేటర్ బిజినెస్ చేయబోతున్నాయని ఒక అంచనా. రెండింటికి బ్లాక్ బస్టర్ టాక్స్ వస్తే మాత్రం ఆకాశమే హద్దుగా రికార్డులు బద్దలు కావడం ఖాయం. వార్ 2 ప్రస్తుతం చివరి పాట చిత్రీకరణలో ఉంది. జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలయికలో తీస్తున్న ఈ డాన్స్ నెంబర్ ఆర్ఆర్ఆర్ లో నాటు నాటు రేంజ్ లో ఉంటుందని ఫ్యాన్స్ బోలెడు నమ్మకం పెట్టుకున్నారు. కొరియోగ్రఫీ మీద ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారట. ఇక కూలి సంగతికొస్తే అనిరుద్ రవిచందర్ రీ రికార్డింగ్ తప్ప మిగిలిన పనులన్నీ పూర్తయినట్టే. ఈ నెలాఖరులోగా ఫైనల్ కాపీ సిద్ధం చేసి సెన్సార్ కు వెళ్లిపోతారు. వరల్డ్ వైడ్ స్క్రీన్ కౌంట్ పరంగా ఎవరిది పై చేయి అవుతుందంటే వార్ 2 సమాధానమే వినిపిస్తోంది.. దర్శకుడు లోకేష్ కనగరాజ్ బ్రాండ్ తో పాటు పెద్ద స్టార్ క్యాస్టింగ్ కూలీకి పెద్ద ప్లస్ కానుంది.

## నయనతార పోస్టు వైరల్...

# విఘ్నేష్‌తో విడాకులు?

హీరోయిన్ నయనతార, దర్శకుడు విఘ్నేష్ శివన్ ప్రేమించి పెళ్లి చేసకున్నారు. పెళ్లి జరిగిన తరువాత వైవాహిక జీవితం ఆనందంగా సాగింది. విఘ్నేష్ కంటే ముందు శింబు, ప్రభుదేవాలతో నయనతార ప్రేమాయణం కొనసాగించింది. ఇద్దరితో విభేదాలు రావడంతో ప్రేమకు ఫుల్‌స్టాప్ పెట్టి విఘ్నేష్ ను పెళ్లి చేసుకుంది. ప్రస్తుతం నయనతార, విఘ్నేష్ దంపతులకు సరోగసీతో ఇద్దరు పిల్లలకు జన్మనించారు. సోషల్ మీడియాలో నయనతార యాక్టివ్‌గా ఉంటారు. సామాజిక మాధ్యమాల్లో తార ఒక పోస్టు చేసి డిలీట్ చేశారు. తెలివి తక్కువ వ్యక్తిని పెళ్లి చేసుకున్నప్పుడు వివాహం అనేది పెద్ది తప్పు అవుతుందని, భర్త చేసే పనులకు భార్య బాధ్యత వహించాల్సిన అవసరం లేదని నయనతార తెలిపారు. పురుషులు మెచ్యూర్‌గా ఉండరని, తనని ఒంటరిగా వదిలేయాలని కోరారు. తన భర్తతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నానని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. పోస్టు చేసిన వెంటనే నయనతారా డిలీట్ చేశారు. ఈ పోస్ట్ స్క్రీన్ షాట్ రూపంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నయనతార, విఘ్నేష్ మధ్య గొడవలు జరుగుతున్నాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ దంపతులు కూడా విడాకులు తీసుకునే అవకాశం ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.






# ప్రభాస్ మాకు సాయం చేయలేదు.. : ఫిష్ వెంకట్ భార్య

సినీ నటుడు ఫిష్ వెంకట్ ప్రస్తుతం ప్రాణాలతో పోరాడుతున్నారు. రెండు కిడ్నీలు చెడిపోవడంతో ఆయన బోడుప్పల్‌లోని ఓ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. పరిస్థితి మరింత విషమించడంతో ఒక్క కిడ్నీ అయినా మార్చాలని వైద్యులు తెలిపారు. అందుకు కనీసం రూ.50 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో సాయం కోరుతూ అతడి భార్య, కూతురు మీడియా ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో హీరో ప్రభాస్ ఫిష్ వెంకట్‌కు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. కిడ్నీ దాత ఉంటే మిగితా ఖర్చులన్నీ భరిస్తామని చెప్పినట్లు ప్రభాస్ టీమ్ ఫోన్ చేసినట్లు ఫిష్ వెంకట్ కూతురు స్రవంతి చెప్పింది. కానీ, అది ఫేక్ కాల్ అని తర్వాత తెలిసింది. అపదలో ఉన్న తమకు ప్రభాస్ పేరు చెప్పి ఆశలు కల్పించి.. ఇప్పుడు మరింత దుఃఖంలోకి నెట్టేశారని వెంకట్ కుటుంబసభ్యులు రోదిస్తున్నారు. ప్రభాస్ అసిస్టెంట్ నుంచి ఫోన్ వచ్చిన మాట వాస్తవమే.. కావాల్సినంత సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పుడు ఫోన్ చేస్తుంటే ఎవరూ స్పందించడం లేదని ఫిష్ వెంకట్ భార్య తెలిపారు. నిజంగా తమకు సాయం అందితే.. అందింది అని చెబుతాం, కానీ మాకు ఎలాంటి సాయం అందలేదు అని ఆమె స్పష్టం చేశారు. నటుడి కూతురు మాట్లాడుతూ.. ప్రభాస్ పిఏ అంటూ ఐదు రోజుల కిందట తనకు ఫోన్ వచ్చిందని.. తన తండ్రి పరిస్థితి గురించి





వివరిస్తే.. ప్రభాస్ షూటింగ్‌లో ఉన్నారు.. కాసేపు అయ్యాక కాల్ చేస్తామన్నారని.. అది నిజమనే తాను నమ్మినట్లు వెల్లడించింది. కానీ, ఆ తర్వాత కాల్ లిఫ్ట్ చేయడం లేదని.. తనకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని స్పష్టం చేసింది.

E-PAPER
visit us @ http://e-paper.sooryasena.com




www.sooryasena.com

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com